





# విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 13-06-2023 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 47 సంచిక : 225 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం

- క్రోసూరులో విద్యాకానుక పంపిణీ కార్యక్రమం
- అమిత్ షా వ్యాఖ్యలపై స్పందించిన జగన్
- తాను ఎవరినీ నమ్ముకోలేదన్న ఏపీ సీఎం





పల్నాడు, (విజయభాను న్యూస్) : జగనన్న విద్యాకానుక పంపిణీ కార్యక్రమంలో భాగంగా.. సోమవారం పల్నాడు జిల్లా క్రోసూర్‌లో జరిగిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారాయన. "పాఠశాలలు ప్రారంభమైన రోజే విద్యాకానుక అందిస్తున్నాం. ప్రభుత్వ, ఎయిడెడ్ విద్యార్థులకు విద్యాకానుక కిట్లు ఇస్తున్నాం. కిట్లలో మెరుగైన మార్పులు తెచ్చాం. ప్రతీ విద్యార్థికి మూడు జతల యూనిఫామ్, స్కూల్ బ్యాగ్, షూస్, సాక్సులు అందిస్తున్నాం. నోట్ బుక్స్, వర్క్ బుక్స?, బైలింగువల్ పాఠ్య పుస్తకాలు, డిక్షనరీలతో పాటు బ్యాగు సైజులు పెంచాం. యూనిఫామ్ డిజైన్‌లోనూ మార్పులు చేశాం అని తెలిపారాయన. ఈ ఒక్క పథకం మీదే ఈ నాలుగు ఏళ్లలో ఈ పిల్లల మేనమామ ప్రభుత్వం అక్షరాల రూ. 3,366 కోట్లు ఖర్చు చేశామని చెప్పడానికి గర్వపడతున్నాం అని సీఎం జగన్ చెప్పారు. ఈ ఏడాది 43.10 లక్షల మంది విద్యార్థులకు 1,042.53 కోట్ల వ్యయంతో విద్యాకానుక అందిస్తున్నాం. ప్రతీ విద్యార్థికి రూ. 2,600 విలువైన కిట్ పంపిణీ అందిస్తున్నామని తెలిపారు. ప్రపంచాన్ని ఏలే పరిస్థితిలో మన విద్యార్థులు ఉండాలి. అందుకే టోఫెల్ పరీక్షలకు సిద్ధం చేసే కార్యక్రమాన్ని చేపట్టాం. ఈ ఏడాది నుంచే అమలు చేస్తున్నాం. ఇందుకోసం అమెరికాకు చెందిన సంస్థతో ఒప్పందం చేసుకున్నాం. ఇంగ్లీష్ మాట్లాడడంలో మన విద్యార్థుల ప్రతిభ పెరుగుతుందన్నారు సీఎం జగన్.

ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ బయట తీవ్రమైన ఎండలు ఉన్న కూడా ఏమాత్రం ఖాతరు చేయని చిరునవ్వులతో,

తరువాయి 2లో..

## వైకాపా బీజేపీలది ప్రభుత్వపరమైన బంధమే

**వారు మాకు ఎంత గౌరవం ఇస్తే.. మేము అంతగానే గౌరవిస్తాం**

**మేము ఎవరితోనూ పొత్తు పెట్టుకోం.. ఎవరి కాళ్లు పట్టుకోం**

**అమిత్ షా వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన మంత్రి అమర్నాథ్**



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : వైకాపా, బిజెపిలది ప్రభుత్వాల మధ్య బంధం మాత్రమేనని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా విశాఖ నగరంలో ఆదివారం నిర్వహించిన బహిరంగ సభలో మాటా ్లడుతూ రాష్ట్ర ప్రభుత్వంపైన, అదేవిధంగా వైసీపీ నాయకుల పైన చేసిన విమర్శలపై అమర్నాథ్ తీవ్రంగా స్పందించారు. సోమవారం స్థానిక సర్క్యూట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమర్ మాట్లాడుతూ వారు మాకు ఏ విధమైన గౌరవం ఇస్తారో మేము కూడా అదే మాదిరి గౌరవం ఇస్తామని, మేం పొత్తుల కోసం ఎవరి కాళ్లు పట్టుకోమన్నారు. అమిత్ షా, నడ్డా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మీద, పార్టీ నేతల పైన విమర్శలు చేస్తుంటే తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎల్లో మీడియా సంబరాలు చేసుకుంటున్నాయని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తారా? లేదా? అని తాము అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేక ఈ విమర్శలను వినియోగించుకోవాలని తెలుగుదేశం పార్టీ చూస్తోందని అన్నారు. సంక్షేమ పథకాలకు నిధులు తాము పంపిస్తుంటే, ఫోటోలు వీళ్ళు పెట్టుకుం టున్నారని, రాష్ట్రాన్ని వైసీపీ నాయకులు దోచేస్తున్నారని, విశాఖలో సంఘవిద్రోక శక్తులు ఉన్నాయని బిజెపి అగ్ర నాయకులు చేసిన విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నానని అమర్నాథ్ చెప్పారు. మోడీ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో అమిత్ షా విశాఖ వచ్చి స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడుతారు అనుకు న్నామని, ప్లాంటు ప్రైవేటీకరణను నిలిపి వేస్తూ అమిత్ షా ఏదైనా ప్రకటన చేస్తారని ఈ ప్రాంత ప్రజలందరూ ఎదురు చూశారని అయితే ఆయన ఇక్కడ ప్రజల

తరువాయి 2లో..

## టిడిపి ట్రాప్‌లో బీజేపీ

**టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి**



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : తెదేపా ట్రాప్‌లో భాజపా పడిందని టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

వైజాగ్ స్టీల్ ప్లాంట్ గురించి కేంద్రహోంమంత్రి అమిత్‌షా ఎందుకు మాట్లాడలేదని వైకాపా ప్రాంతీయ సమన్వయకర్త, తితిదే ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ప్రశ్నించారు. నగరానికి వచ్చి ఈ ప్రాంతం గురించి ఒక్క మాట కూడా చెప్పకపోవడం దారుణమన్నారు. విశాఖపట్నం పరిధి జ్ఞానాపురంలోని ఎర్నిమాంబ ఆలయ శిఖర ప్రతిష్ఠ కార్యక్రమంలో సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. "తెదేపా ట్రాప్‌లో భాజపా పడింది. అసలు అమిత్‌షా సభలో వేదికపై ఎవరున్నారో తెలుసు కదా! తెదేపా నేతల మాటలే ఆయన తన ప్రసంగంలో పేర్కొన్నారు. గతంలో రాష్ట్రానికి ఏమని మాటిచ్చారు? ఇప్పుడేం చేశారు? దానికి అమిత్‌షా సమాధానం చెప్పి ఉంటే చాలా సంతోషించేవాళ్లం" అని సుబ్బారెడ్డి అన్నారు.

## సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ ఫలితాలు విడుదల..

ఢిల్లీ : పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నిర్వహించిన సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ పరీక్ష ఫలితాలు నేడు విడుదలయ్యాయి. సివిల్స్ ఫలితాలతో పాటు ఇండియన్ ఫారెన్ సర్వీసెస్ (ఐఎఫ్ఎస్) ఫలితాలను కూడా విడుదల చేశారు. 2023 సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలో 14,600 మందికి పైగా అభ్యర్థులు అర్హత సాధించారు. సీరియల్ నంబర్లు, రోల్ నంబర్లు, ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల పేర్లతో కూడిన జాబితా యూపీఎస్సీ వెబ్‌సైట్‌లో ఉంచింది. ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు మెయిన్స్ పరీక్ష కోసం మరోసారి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని యూపీఎస్సీ వెల్లడించింది. డీటెయిల్డ్ అప్లికేషన్ ఫారం-1 (డీఏఎఫ్-1)లో దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. దీనికి సంబంధించిన గడువు తేదీని త్వరలోనే ప్రకటించనున్నారు. ప్రిలిమ్స్ అభ్యర్థులు తమ ఫలితాలను https://upsc.gov.in/ వెబ్ సైట్లో చూసుకోవచ్చు.

## ప్రజా సంక్షేమం కోరుతూ పవన్ యాగం



మంగళగిరి, (విజయభాను న్యూస్) : ధర్మ పరిరక్షణ, ప్రజా క్షేమం ఆకాంక్షిస్తూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇవాళ మంగళగిరిలో యాగం ప్రారంభించారు. ఈ యాగాన్ని పవన్ స్వయంగా గణపతి పూజతో అంకురార్పణ చేశారు. ఇవాళ ఉదయం 6.55 గంటలకు పవన్ సంప్రదాయబద్ధంగా పట్టువస్త్ర ధారణలో యాగశాలకు వచ్చి దీక్ష చేపట్టారు. ప్రజలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సకల సౌభాగ్యాలతో విలసిల్లాలని కోరుకుంటూ దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ యాగం మంగళవారం కూడా కొనసాగుతుందని జనసేన పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది.

## నగర పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వండి

**- స్వచ్ఛ భారత్ మిషన్ జాయింట్ సెక్రటరి రూపా మిశ్ర**



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : నగర పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని స్వచ్ఛభారత్ మిషన్ అర్బన్ జాయింట్ సెక్రటరి రూపామిశ్ర అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె ఆర్.కె. బీచ్ రోడ్డు, హనుమంతువాక నుండి సింహాచలం వరకు బీఆర్టీఎస్ రోడ్డును జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంలో పారిశుధ్యంపై దృష్టి సారించి పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ముఖ్యంగా బీఆర్టీఎస్ లో రోడ్డు ప్రక్కల మార్జిన్లలో వ్యర్థాలు లేకుండా చూడాలని, మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నగర పరిశుభ్రత విషయంలో రాజీలేకుండా ఎప్పటి చెత్తను అప్పుడే యార్డులకు తరలించాలని, ప్రతి ఇంటి నుండి తడి-పొడి చెత్త సేకరణ పక్కాగా జరగాలని, సేంద్రియ ఎరువును ప్రోత్సహించాలని, ముఖ్యంగా ప్రజలలో పారిశుధ్యంపై విషయ

తరువాయి 2లో..

## డిజిటలైజేషన్‌తో దేశంలో విప్లవాత్మక మార్పులు

వారణాసి : డిజిటలైజేషన్ దేశంలో విప్లవాత్మక మార్పు లను తీసుకువచ్చిందని ప్రధాని మోడీ ప్రశంసించారు. పెరుగుతున్న డేటా విభజన సమస్యను హైలెట్ చేస్తూ.. అర్థవంతమైన విధాన రూపకల్పన, సమర్థవంతపు వనరుల కేటాయింపు మరియు ప్రజలకు సమాచారం పంపిణీకి అధిక నాణ్యత కలిగిన డేటా అవసరమని అన్నారు. వారణాసిలో సోమవారం జరిగిన 'జి 20 డెవలప్ మెంట్ మినిస్టర్స్' సదస్సులో వర్చువల్‌గా ప్రధాని మోడీ పాల్గొన్నారు. డేటా విభజనను తగ్గించడంలో సాంకేతికత ప్రజాస్వామ్యీకరణ కీలకమైన సాధమని అన్నారు. డిజిటలైజేషన్‌తో భారత్‌లో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, తన అనుభవాలను భారత్ పొరుగుదేశాలతో పంచుకునేందుకు సుముఖంగా ఉందని అన్నారు. జి 20 అభివృద్ధి అజెండా కాశీ నగరానికి కూడా చేరినందుకు తాను సంతోషిస్తున్నానని అన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాన్ని (ఎస్‌డిజి)ని వెనక్కు నెట్టకుండా చూడటం మనందరి సమిష్టి బాధ్యత అని అన్నారు.



# ఘనంగా పంచకర్ల ముందస్తు పుట్టిన రోజు వేడుకలు



మద్దిలపాలెం (విజయభాను న్యూస్) : విశాఖపట్నం జిల్లా వైకాపా అధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు జన్మదిన సందర్భంగా (ఈ సంవత్సరం అత్యవసర ప్రయాణం కారణంగా అందుబాటులో ఉండడం లేదు) కావున ముందుగా సోమవారం మద్దిలపాలెం పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకులు పార్టీ శ్రేణులు, అభిమానులు మధ్య ఘనంగా జరిగియి. అనంతరం పూలమాలలు , పుష్ప గుచ్చాలు, మిటాయిల తో శుభాఅభినందనలు తెలియజేశారు. భారి కేక్ కటింగ్ చేసి అభిమానులు ఆనంద వేడుకులు జరుపుకున్నారు. ఈ కార్యక్రమలో పార్టీ ముఖ్య నాయుకులు మాజీ శాసనసభ్యులు ఎస్.ఎ రెహ్మాన్ , నాయుకులు రవి రెడ్డి , అల్లంపల్లి రాజ బాబు , కంపా హనోక్, పేర్ల విజయ చందర్ , కాశి విశ్వ నాదం , మొల్లి అప్పారావు , పేడాడ రమణి కుమారి , పిలా వెంకట లక్ష్మి , అడ్డాల కృపా జ్యోతి , మాన్యాల శ్రీనివాస్, అప్పన్న , కే.వి బాబా , నల్ల రవి కుమార్, యతిరాజులు నాగేశ్వరావు, నారా నాగేశ్వరావు,చొక్కర శేఖర్, పిలా ప్రేమ్ , రామారావు , మజ్జి జ్యోతి , వెంగల రావు , అజయ్, వెంకట రావు , శ్రీనివాస్ రెడ్డి తదితరాలు పాల్గొన్నారు.

# కళానగర్ లో పార్కు నిర్మించాలి – నాగోతి శివాజీ



(మధురవాడ విజయభాను న్యూస్) : శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మధురవాడ ప్రాంతంలో కళానగర్ కు ఒక ప్రత్యేకత ఉందని కానీ ఇక్కడ ఒక పార్కు కూడా లేదని టి.ఎన్.టి.యు.సి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం మహావిశాఖ **GVMC** జోన్–2, కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ కళానగర్ కాలనీలో పబ్లిక్ పార్క ఏర్పాటు చేసి పిల్లలకు ఆట విడుపు వస్తువులను సమకూర్చాలని కోరారు. అలాగే కాలని లో సిసి రోడ్లు, కాలువలు, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు.

అనంతరం 7వ వార్డు కార్పొరేటర్ పిళ్ళా మంగమ్మ ను కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాగోతి ఆనంద్, నాయుడు, దుర్గాసి ఆనంద్, సాయి శ్రీనివాస్, వీరబాబు, కళానగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# కాలుష్య నియంత్రణకు సహకరించండి

## పర్యావరణ పరిరక్షణకు అందరి సహకారం అవసరం – నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : విశాఖను కాలుష్య నియంత్రణకు, పర్యావరణ పరిరక్షణకు అందరి సహకారం అవసరమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె కాలుష్య నియంత్రణలో భాగంగా ఆరిలోవలోని తమ క్యాంప్ కార్యాలయం నుండి విధులలో భాగంగా ప్రజా రవాణా అయిన ఆర్టీసీ బస్సులో ప్రయాణించి మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయానికి చేరుకొని "డయల్ యువర్ మేయర్", "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం తిరిగి బస్సులో తమ క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగిపోతున్న దృష్ట్యా, కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని నగర పౌరులకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ఉద్యోగులు, నగర ప్రజలు, వివిధ వ్యాపార సంస్థలు, విద్యాసంస్థల యాజమాన్యం తదితరులు కాలుష్య నియంత్రణకు సహకరించి వారంలో ఒక్క రోజు ప్రజారవాణాను ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. కాలుష్య నియంత్రణకు ప్రతి సోమవారం తనతో పాటు జివిఎంసి ఉద్యోగులు తమ వాహనాలను వదిలి ప్రజారవాణా వ్యవస్థను ఉపయోగిస్తున్నారని తెలిపారు.

# పాసర్ల ప్రసాద్ కు షోకాజ్ నోటీసు

మధురవాడ (విజయభాను న్యూస్) : టీడీపి సినియర్ నాయకులు ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పై పలు మాధ్యమాల్లో పాసర్ల ప్రసాద్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదివారం షోకాజ్ నోటీస్ జారీ చేశారు. గత వారంలో జీవీఎంసీ మధురవాడ దరి కార్ షెడ్ జంక్షన్లో గల శ్రీ బబ్బేలమ్మ అమ్మవారి ఊరి పండుగ సందర్భంగా 7వ వార్డు కార్పొరేటర్ పిల్ల మంగమ్మ ఆహ్వానం మేరకు ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. అదే సమయంలో వైసీపీ ఎంపీ ఎం.వి.వి సత్యనారాయణ కూడా హాజరు కావడంతో అప్పుడు తీసిన గ్రూప్ ఫోటో పై టిడిపి నాయకుడు పాసర్ల ప్రసాద్ వివిధ మాధ్యమాల్లో చేసిన విమర్శలపై కార్పొరేటర్ మంగమ్మ, ఉత్తర నియోజకవర్గ నాయకులు స్పందిస్తూ ఆధారాలతో పార్టీ పెద్దలకు ఫిర్యాదు చేయడంతో 7 రోజులలో దీనిపై వివరణ ఇవ్వాలని పాసర్ల ప్రసాద్ కు షోకాజ్ నోటీస్ జారీ చేయడంతో స్థానిక నేతలు దాసరి శ్రీనివాస్, గొల్లంగి ఆనందబాబు, గరే గురునాథ్, నాయకులు, గంటా అభిమానులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా అవంతి పుట్టినరోజు వేడుకలు



మధురవాడ (విజయభాను న్యూస్) : భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు సోమవారం మధురవాడలో ఘనంగా నిర్వహించారు. జీవీఎంసీ చీఫ్ విప్ మరియు 6వ వార్డ్ కార్పొరేటర్ డా.ముత్తంశెట్టి లక్ష్మి ప్రియాంక పిలుపు మేరకు 6వ వార్డు రేవల్ల పాలెం రోడ్డు లో ఉన్న అమ్మఒడి కేంద్రంలో కేక్ కటింగ్ చేసి సుమారుగా 50 మంది పిల్లలకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనం ఏర్పాటు చేశారు. అలాగే 7వార్డు ఉడా కాలనీలో గల సన్ ఫ్లవర్ ఆర్గనైజేషన్ నందు కేక్ కటింగ్ చేసి వికలాంగులకు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో 6, 7 వార్డు అధ్యక్షులు బోట్టా అప్పలరాజు, పోతిన శ్రీనివాసరావు, సంజీవ్ యాదవ్, వాండ్రాశి రవి, లోహిత్, కొండపల్లి వరలక్ష్మి, అనురాధ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ఫోర్స్మెంట్ బృందాలతో దాడులు



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు ఆధ్వర్యంలో నిషేధిత ప్లాస్టిక్ కలిగి ఉన్న దుకాణాలపై ఎన్ఫోర్స్మెంట్ బృందాలు తనిఖీ చేసి అపరాధ రుసుం వసూలు చేశారు. నగర పరిధిలో ప్లాస్టిక్ అమ్మే దుకాణాలుపై, వాడే వర్తకులపై ఎన్ఫోర్స్మెంట్ బృందాల దాడులు 8 జోన్లలో నిర్వహించి నిషేధిత దుకాణ దారుల నుండి ప్లాస్టిక్ ను పట్టుకోవడంతోపాటు ఆయా దుకాణాదారుల నుండి ఈ రోజు అనగా తేదీ 12-06-2023(సోమవారం) 27 దుకాణాల వద్ద నుండి తనిఖీ చేసి రూ.71,300లు అపరాధ రుసుం వసూలు చేసి, 64.10కె.జిల ప్లాస్టిక్ పట్టుకోవడం జరిగిందని అదనపు కమిషనర్ తెలిపారు. విశాఖ నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు జివిఎంసి కమిషనర్ ఎంతో ప్రయత్నిస్తున్నారని అదనపు కమిషనర్ తెలిపారు. నగర పరిధిలో చిన్న, పెద్ద దుకాణదారులు నిషేధిత ప్లాస్టిక్ అమ్మడం, వాడకం చేసినట్లయితే అపరాధ రుసుంతో పాటు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# వైకాపా బీజేపీలది ప్రభుత్వపరమైన బంధమే

ఆశలపై నీళ్లు చల్లారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాంటును అమ్మకానికి పెట్టిన మీరు, తమపై విమర్శలు చేయడం సరికాదని అమర్నాథ్ హితవు పలికారు. రాష్ట్రంలో ఇసుక మాఫియా ఉందంటూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై అమర్నాథ్ స్పందిస్తూ గడిచిన నాలుగు సంవత్సరాలలో ఇసుక ద్వారా నాలుగు వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని ప్రభుత్వం ఆర్జించిందని తెలియజేశారు.

మరో సంవత్సర కాలంలో రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, ఏపీలో సభలు నిర్వహిస్తూ, తమ ప్రభుత్వాన్ని విమర్శిస్తే ఎంతో కొంత మైలేజ్ వస్తుందన్న ధ్యాసలో బిజెపి అధినాయకులు ఉన్నట్లు అర్థమవుతుందని, వారి పాచికలు ఈ రాష్ట్రంలో పారబోవని అమర్నాథ్ స్పష్టం చేశారు. ఏపీలో మనుగడ కోసం బిజెపి చేస్తున్న ప్రయత్నాలన్నీ వృధా అవుతాయని ఆయన అన్నారు. బిజెపి, వైసీపీల మధ్య అంతర్గత ఒప్పందాలు ఉన్నాయన్న ప్రచారానికి జగన్మోహన్ రెడ్డి విశాఖలోని ప్రధాని మోడీ సభలోనే ఒక స్పష్టత ఇచ్చారని అమర్నాథ్ గుర్తు చేశారు. కేంద్ర నిధులను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని నిరూపించగలరా? అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో 65 లక్షల మందికి ప్రభుత్వం పెన్షన్ ఇస్తుంటే, ఇందులో గోరంత మాత్రమే కేంద్ర ప్రభుత్వ వాటా ఉందని విషయాన్ని అమర్నాథ్ లెక్కలతో సహా స్పష్టం చేశారు. 2021-22 సంవత్సరంలో మధ్యాహ్న భోజన పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం 1500 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే, ఇందులో కేవలం 400 కోట్ల రూపాయలు మాత్రమే కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది అన్న విషయాన్ని ఆయన తెలియజేశారు. రాష్ట్రంలోని కోటి 50 లక్షల మందికి బియ్యం అందిస్తుంటే 90 లక్షల మందికి కేంద్ర ప్రభుత్వం, 60 లక్షల మందికి రాష్ట్ర ప్రభుత్వం బియ్యాన్ని అందిస్తోందని ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని వివిధ రాష్ట్రాలకు ఏ విధంగా నిధులు మంజూరు చేస్తుందో మన రాష్ట్రానికి కూడా అదే విధంగా నిధులు కేటాయిస్తోంది తప్ప, ఈ రాష్ట్ర ప్రజలపై కేంద్రం ప్రత్యేక ప్రేమను చూపడం లేదని అమర్నాథ్ అన్నారు. కేంద్ర%శీ% నిర్లక్ష్యం వల్ల రైల్వే జోన్, ప్రత్యేక హెూదా, పోలవరం, స్టీల్ ప్లాంట్ విషయాలలో రాష్ట్ర ప్రజలు మోసపోయారని మంత్రి అమర్నాథ్ అన్నారు.రాష్ట్ర విభజన సమయంలో వెనకబడిన ప్రాంతాలకు ఇస్తామన్న 350 కోట్ల రూపాయలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రాష్ట్రానికి వచ్చిన అమిత్ షా ఈ రాష్ట్రానికి ఏం చేశారో ఏం చేయబోతున్నారో చెప్పాలి తప్ప, మా పార్టీని తిడితే, వారి పరపతి పెరగదు అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అమర్నాథ్ హితవు పలికారు

**టీ బీజేపీ నేతలు ఇచ్చిన స్క్రిప్ట్ చదివిన అమిత్ షా**

అమిత్ షా విశాఖ సభలో ఆయన చుట్టూ కూర్చున్న వారంతా టీ బిజెపి నాయకులు మాత్రమేనని, వారు ఇచ్చిన స్క్రిప్టును అమిత్ షా చదివి వినిపించారని అమర్నాథ్ ఎద్దేవా చేశారు. తెలుగుదేశం, బిజెపి పొత్తుతో ప్రభుత్వాన్ని నడిపినప్పుడు లబ్ధిదారులకు డబ్బులు అందలేదని, సంక్షేమ పథకాలలో ఒక్క రూపాయి కూడా అవినీతి లేకుండా నేరుగా లబ్ధిదారులు ఖాతాలోకి చేర్చుతున్న ఘనత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానిది అని ఆయన అన్నారు. ఇది బిజెపి నాయకులు కనిపించలేదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు హయాంలో అమరావతిలో జరిగిన స్కాముల గురించి చెప్పాలని చెప్పాలని అమిత్ షాకు అనిపించలేదా? అని ఆయన ప్రశ్నించారు. తిరుపతిలో అమిత్ షాపై రాళ్లు వేయించిన చంద్రబాబు ను అక్కున చేర్చుకోవాలని అనిపిస్తుందా? అని ఆయన ప్రశ్నించారు. సొంతంగా పోటీ చేసే బలం లేక చంద్రబాబు నాయుడు పలు పార్టీల పొత్తును కోరుకుంటున్నాడని, ఒడిస్సా రైలు ప్రమాద ఘటన సమయంలో దేశమంతా శోకసముద్రంలో మునిగి ఉంటే, పొత్తు కోసం చంద్రబాబు అమిత్ షా, నడ్డాలను కలవడం ఎంతవరకు సమంజసమని అమర్నాథ్ ప్రశ్నించారు.

# విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం

ప్రేమానురాగాలు, ఆప్యాయతలు చూపిస్తున్న ప్రతి అక్కకూ, చెల్లెమ్మకూ, ప్రతి అవ్వకూ, తాతకూ, ప్రతి సోదరుడికీ, స్నేహితుడికీ, నా చిట్టిపిల్లలకూ హృదయపూర్వక కృతజ్ఞతలు.

**బడి గంట కంటే ముందే కానుకల గంట...**

వేసవి సెలవులు అయిన తర్వాత నేటి నుంచి బడి తలుపులు తెరుచుకుంటున్నాయి. బడిగంట మోగకముందే, బడికి వెళ్లే పిల్లలకు ఇవ్వాల్సిన కానుకల గంటను మన ప్రభుత్వం ఈరోజే మోగిస్తుంది.

**వరుసగా నాలుగో ఏడాది విద్యా కానుక....**

ఈ రోజు స్కూళ్లు తెరవగానే పుస్తకాల కోసం, యూనిఫాం వంటి వాటి కోసం ఏ ఒక్కపాప, బాబు వారి తల్లిదండ్రులూ ఇబ్బంది పడకూడదన్న లక్ష్యంలో వరుసగా నాలుగో ఏడాది కూడా జగనన్న విద్యాకానుక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. ఈ రోజు జరుగుతున్న కార్యక్రమంలో ప్రతి ప్రభుత్వ, ఎయిడెడ్ స్కూళ్లోనూ ఒకటి నుంచి పదో తరగతివరకూ చదువుతున్న ప్రతి విద్యార్థికి ప్రభుత్వం ఉచితంగా ఈ విద్యాకానుక కిట్‌ను ఇవ్వనుంది.

**బట్టల కుట్టుకూలీతో సహా... విద్యాకానుక కిట్.**

ప్రతి విద్యార్థికి కుట్టుకూలీతో సహా మూడు జతల యూనిఫాం, ఒక స్కూల్‌బ్యాగు, బైలింగివల్ టెక్స్ట్‌బుక్(ఒక పేజీ ఇంగ్లిషు ఒక పేజీ తెలుగు), నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్, ఒక జత షూ, రెండు జతల సాక్సులు, ఒక బెల్టు ఇవి కాకుండా పిల్లలందరికీ ఇంగ్లిషు నుంచి తెలుగుకు అనువదించడానికి ఒక మంచి డిక్షనరీ కూడా విద్యాకానుక కిట్ ద్వారా ఇస్తున్నాం. వారికి వసతులు కల్పిస్తూ... బడి తెరిచే సమయానికి వారికి ఇవ్వవలిసినవి ఇస్తూ.. వీటి మీద ధ్యాస పెడుతూ, క్వాలిటీని మరింత మెరుగుపరిచేలా మార్పులు తీసుకువచ్చాం.

**ఫీడ్ బ్యాక్ ఆధారంగా మరింత మెరుగ్గా...**

పిల్లలకు యూనిఫాం కింద ఇచ్చే క్లాత్ గతేడాది కంటే ఈ సంవత్సరం ఎక్కువ ఇస్తున్నాం. పిల్లలందరూ చక్కగా కనపించాలని యూనిఫాం డిజైన్‌లో కూడా మెరుగైన మార్పులు తీసుకొచ్చాం. నిరుడు సంవత్సరం వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా పుస్తకాల బ్యాగు సైజ్‌ను కూడా పెంచి మెరుగైన బ్యాగు ఇస్తున్నాం. మెరుగైన క్వాలిటీ షూ కూడా ఇస్తున్నాం. బైలింగ్‌వల్ పాఠ్యపుస్తకాల నాణ్యతను కూడా పెంచి పిల్లలకిస్తున్నాం.

ఈ రోజు నుంచి రాష్ట్ర వ్యాప్తంగా విద్యాకానుక కిట్ల పంపిణీ పండగ వాతావరణంలో జరుగుతుంది. చిన్నపిల్లలు ఓటర్లు కాదు వీరిని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్న పరిస్థితి గతం.

**విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు....**

విద్యావ్యవస్థలో మన ప్రభుత్వం తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులు గురించి మరికొన్ని విషయాలు మీకు చెప్పాలి.పాఠశాల స్థాయి నుంచే పేదపిల్లల ఇంగ్లిషు కమ్యూనికేషన్ స్కిల్స్ మరింత మెరుగుపడాలని ఆలోచన చేశాం. మన పిల్లలు ఎక్కడికైనా వెళ్లి ఆ ప్రపంచాన్ని ఏలే పరిస్థితుల్లో మన పిల్లలు ఉండాలి కానీ.. తక్కువగా చూసే పరిస్థితుల్లో ఉండకూడదని ఈ అడుగులు వేశాం. మన పిల్లలకు ఎక్కడైనా ఎదిగేందుకు వీలుగా టోఫెల్ పరీక్షలకు వారిని సిద్ధం చేసే కార్యక్రమం ఈ యేడాది నుంచే మొదలవుతుంది.

# నగర పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వండి

అవగాహన పెంపొందించాలని, ప్లాస్టిక్ నిర్మూలనకు అవగాహన కార్యక్రమం చేపట్టాలని ప్రజారోగ్యపు అధికారులను ఆదేశించారు. బీచ్ లోని సందర్శకులు, పర్యాటకులు వెంట తెచ్చుకున్న ఆహార పదార్థాల యొక్క వ్యర్థాలను డస్ట్ బిన్లలో వేసే విధంగా చూడాలన్నారు. వ్యాపారస్తులు తమ దుఖాణాల ముందు తప్పని సరిగా 2 బిన్లు ఉండాలన్నారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్లు డాక్టర్ వై శ్రీనివాస రావు, డాక్టర్ వి సన్యాసి రావు, ఎస్ ఎస్ వర్మ, సీఎంఓహెచ్ డాక్టర్ నరేష్ కుమార్, డిసిపి పద్మజ, జెడ్.పి. మల్లయ్య, పబ్లిక్ హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 65 వ వార్డులో జగనన్న విద్యా కానుక పంపిణీ



గాజువాక (విజయభాను న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న విద్యా కానుక పంపిణీ కార్యక్రమం జీవీఎంసీ 65 వ వార్డు,రాజీవ్ మార్గ్,భానోజీ కోలనీ,సంజీవ్ కోలనీ,బాపూజీ కోలనీ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు పాల్గొని మాట్లాడారు. విద్యాభి వృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారాయని తెలిపారు. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి సూచనలతో ఆయా పాఠశాలల్లో అభివృద్ధి పనులు చురుగ్గా జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బివి నాగమణి,ఎన్ వి ప్రభాకర్, వి దేవానంద బాబు,వార్డు వైసీపీ ప్రధాన కార్యదర్శి పెద్దింటి మంగునాయుడు,గూన శ్రీనివాసరావు,జన సతీశ్,ఎల్వి రమణ,రామకృష్ణ,ఉపాధ్యాయులు అనురాధ,బి లలిత,కె రమణ తదితరులు పాల్గొన్నారు.

## దళిత యువకుడు బుర్ర రవికుమార్ మృతికి కారణమైన వారిని తక్షణమే అరెస్టు చేయాలి



విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : దాడి గురైన దళిత యువకుడు బొర్రా రవికుమార్ పై దాడికి పాల్పడి ఆత్మహత్యకు ప్రేరేపించిన ఆధిపత్య కులానికి చెందిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని దళిత విముక్తి రాష్ట్ర కన్వీనర్ సోర్ల వెంకటరమణ డిమాండ్ చేశారు. కేజీహెచ్ లో ఆయన మాట్లాడుతూ బాధితుడు రవికుమార్ వైద్యం పొందుతూ ఈరోజు తెల్లవారుజామున మరణించారని తెలిపారు. అచ్చుతాపురం మండలం. జగ్గన్నపేట గ్రామంలో ఈనెల 6న పనిచేసి వస్తుండగా దారిలో అడ్డుకొని ఆదిపత్య కులానికి చెందిన వారు తీవ్రంగా దాడి చేశారనీ. తెలిపారు. ఆత్మహత్యకు ప్రేరేపించారని పేర్కొన్నారు దీంతోఅవమానం, దెబ్బలు తట్టుకోలేక ఉరివేసుకుని అనకాపల్లి బెనర్జీ హాస్పటల్ లో ప్రాణాపాయ స్థితి లో ఐదు రోజులు పాటు వైద్యం చేయించుకున్నాడని తెలిపారు ఆర్థిక భారంతో నిన్న కేజీహెచ్ బాధ్యతని తరలించి వైద్యం పొందుతున్న సమయంలో మరణించారన్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని గ్రామానికి తరలించమన్నారు. భీమ్ సేన వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ దుండగులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దర్యాప్తుల వంగ కేజీ కు వచ్చిన అనకాపల్లి డిఎస్పి కే.వీ. సత్యనారాయణ మాట్లాడుతూ అదుపులోకి తీసుకున్నామని దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఇందులో ఎందుతులపై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం తో పాటు ఆత్మహత్య ప్రేరేపణ సెక్షన్ కింద కేసు నమోదు చేశామని రేపు కోర్టులో ఆధారపరుస్తామని బాధిత కుటుంబ సభ్యులకు ఈ కార్యక్రమంలో అప్పారావు బంకపల్లి అప్పారావు బి సన్యాసమ్మ భీం సేన అధ్యక్షుడు ఓంకార్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగాస్వామి వారి విగ్రహ ప్రతిష్ట

## పాల్గొన్న జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు చింతకాయల





పరవాడ, విజయభాను న్యూస్ : అనకాపల్లి జిల్లా పరవాడ మండలం నాయుడుపాలెం మరియు ముత్యాలమ్మ పాలెం గ్రామపంచాయతీ పరిధిలో హనుమాన్ నగర్ ,సమ్మంగిపాలెం ,జాలారిపేట, మంగప్పగారిఊరు,కోరంగిపాలెం పంచ గ్రామాలు ఆధ్వర్యంలోశ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠా ఆవిష్కరణ దర్శనం చేసుకున్నఅనకాపల్లి జీల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు, సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో...

తిక్కవానిపాలెం గ్రామ సర్పంచ్చేపల మసేను మండల కోఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న, వార్డ్ మెంబర్ ఒలిశెట్టి పోల్లమ్మ మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థినికి ఫాబ్ ఆర్థిక సహాయం



భీమునిపట్నం, విజయభాను న్యూస్ : కళాశాల ఫీజు కట్టడానికి ఇబ్బంది పడుతున్న తాడివాడ సోనీ అనే విద్యార్థినికి ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి (ఫాబ్) ఆధ్వర్యంలో పదివేల రూపాయలు అందజేశారు. ఇంటర్మీడియేట్ పూర్తి చేసిన ఈ విద్యార్థిని తండ్రి సెక్యూరిటీ గార్డుగా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అందువలన బిఎస్సీ చదవాలని కోరిక ఉన్నప్పటికీ తన కుటుంబం పరిస్థితుల దృష్ట్యా ఇబ్బంది పడుతోందని తెలుసుకున్న ఫాబ్ తక్షణమే స్పందించి ఆమెకు రూ. 10 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి సభ్యులు సన్నీ కాళ్ళ, సూర్య శ్రీనివాస్ ముసునూరి, సత్యనారాయణ విజ్జపు, సాయి గుగ్గిళ్ల, నరేంద్ర కుమార్ కందివలస, దేవానంద్ రాజు, అశోక్ కట్టమూరి, రమణ రావు కట్టమూరి, శ్రీరామ్ మూర్తి మొకర పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమంలో 6 అర్జీలు

భీమునిపట్నం, విజయభాను న్యూస్ : జీవిఎంసి జోన్-I, జోనల్ కార్యాలయంలో సోమవారం జోనల్ సూపరింటెండెంట్ ఎస్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంకు 6 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. వీటిలోపట్టణ ప్రణాళిక విభాగంనకు- 2,ఇంజనీరింగ్ విభాగానికి - 2 , రెవెన్యూ విభాగానికి 1,ప్రజా రోగ్యం విభాగానికి 1 వచ్చినట్లు చెప్పారు. తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగిందనీ ఆయన అన్నారు.

# 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు చేతుల మీదుగా జగనన్న విద్యాకానుక పంపిణీ



అక్కయ్యపాలెం, (విజయభాను న్యూస్) : విశాఖ దక్షిణ నియోజకవర్గం 35 వ వార్డు పరిధిలో ఆంధ్ర రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన కార్యక్రమం జగనన్న విద్యా కానుక భవిష్యత్తు తరాల కోసం ముందుగా ముందు చూపుతో ఆలోచించి 29 రాష్ట్రాల్లో ఏ రాష్ట్రంలోని లేనివిధంగా ఆంధ్ర రాష్ట్రంలో విద్యార్థి దశనించే ఉత్తమమైన విద్యను అందించేందుకు విద్యార్థులు అందరూ కూడా చక్కని విద్య అలవర్చుకునేందుకు చక్కని యూనిఫార్మ్ స్కూల్ షూస్ స్కూల్ బ్యాగ్ స్కూల్ బెల్ట్ స్కూల్ టెక్స్ట్ బుక్స్ అందిస్తూ వారందరికీ కూడా ఐక్యూ పెరిగే విధంగా సంపూర్ణ పౌష్టిక ఆహారం ఐరన్ కంటెంట్ ఎక్కువ ఉన్న రాగి జావా పప్పు చెక్కి ఇలా పిల్లలు మెదడు అభివృద్ధి చెందే విధంగా ప్రతి ఒక్కరికి కూడా ఉత్తమ విద్యార్థులుగా ఉత్తమ పౌరులుగా ఉత్తమ విద్యావేత్తలుగా తీర్చిదిద్దడం కోసం జగన్మోహన్ రెడ్డి అనతి కాలంలోనే సుమారు 30 వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలను అభివృద్ధిపరిచి నాడు నేడు లో భాగంగా స్కూల్లో చదువుకున్న విద్యార్థులకు ప్రతి ఏటా విద్యా కానుక ద్వారా గా పిల్లలకి కానుకలు ఇస్తూ బడికి పంపిస్తున్న తల్లులకు అమ్మ ఒడి పథకం ద్వారా గా తల్లుల ఖాతాలకు నేరుగా 15000 రూపాయలు ఖాతాలో వేస్తూ పారదర్శక పరిపాలన కొనసాగిస్తూ ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ఈ సంక్షేమ పథకం జగనన్న విద్యా కానుక ఈ సంక్షేమ పథకాన్ని విశాఖ దక్షిణ నియోజకవర్గం 35 వ వార్డు పరిధిలో జీవీఎంసీ వారి స్కూల్లో జీవీఎంసీ ప్రభుత్వ స్కూల్లో ఈరోజు కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు చేతుల మీదుగా పిల్లలకు వారి తల్లిదండ్రులకు జగన్ మోహన్ రెడ్డి తాలూకా ప్రభుత్వ పరిపాలన గురించి చెబుతూ వారందరికీ కూడా జగనన్న విద్యా కానుక వారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో స్కూల్ల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు 35వ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు శ్రీ శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి దేవస్థానం ధర్మకర్తలు భత్తి మంగరాజు కంటిపల్లి వరలక్ష్మి 35వ వార్డు వైఎస్ఆర్సిపి వర్కింగ్ ప్రెసిడెంట్ మహంతి గౌరీశంకర్ పాల్గొన్నారు.

# విద్యా కానుకతో చిన్నారుల ముఖంలో పట్టలేని ఆనందం

## అనంతగిరిలో జగనన్న విద్యా కానుకలను పంపిణీ చేసిన ఎంపీపీ శెట్టి నీలవేణి



అనంతగిరి విజయభాను న్యూస్ : అనంతగిరి ఎంపీపీ సోషల్ మీడియాలిబీ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న చిన్నారు లకు సఖల సదుపాయాలు కల్పించడంతోపాటు నాణ్యమైన విద్యను అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ లివైయస్ జగన్మోహన్ రెడ్డి మదిలో నుంచి వచ్చిన వినూత్న ఆలోచన విద్యా కానుక కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సరఫరా చేసిన జగనన్న విద్య కానుక కిట్లను అనంతగిరి మండల కేంద్రంలో ఎంపీపీ శ్రీమతి లిశెట్టి నీలవేణిలి మండల పరిధిలోని పలువురు సర్పంచులు ఎంపీటీసీల తో కలిసి విద్యార్థులకు అందజేశారు. 9 రకాల వస్తువులతో కూడిన జగనన్న కిట్ల పంపిణీ తో విద్యార్థుల ముఖంలో ఆనందం నెలకొంది.థాంక్యూ సీఎం సార్ అంటూ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. బడుగు బలహీన వర్గాల తో పాటు నిరుపేదలకు అండగా నిలుస్తూ ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్యను అందించడంతోపాటు విద్యా కానుక కిట్లను సర్ఫరా చేయడం ఎంతో ఆనందదాయకమని వాటిని సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని విద్యార్థులు నిర్దేశించి ఎంపిపి నీలవేణి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి, పెద్ద బిడ్డ ,వాలాసి సర్పంచులు సోమల రూతు, సాలెపు పెంటమ్మ, సన్యాసిరావు,కోఆప్షన్ సభ్యుడు షేక్ మదీనా పిఎసిఎస్ చైర్మన్ పాడి కృష్ణమూర్తి వైఎస్ఆర్సిపి నాయకులు రాజ్ కుమార్ లతోపాటు డి ఎల్ డి ఏ శాంతి కుమారి అనంతగిరి మోడల్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు కుమారి సురేష్,పేరంటాలు, మండల విద్యాశాఖ అధికారి ఎల్బి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారు గుడి కి (టిటిడి) దేవస్థానం 10 లక్షలు రూపాయలు మంజూరు

### ఎమ్మెల్యే అదీప్ కు జడ్పిటిసి పిఎస్ రాజుకు కృతజ్ఞతలు తెలిపిన సంఘ సభ్యులు



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం తానం గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ గాదాలమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధి నిమిత్తం టిటిడి తిరుమల తిరుపతి దేవస్థానం వారు 10 లక్షలు రూపాయలు మంజూరు చేశారు.. పెందుర్తి శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజు వారి సహాయంతో పి ఎస్ రాజు ఆధ్వ ర్యంలో సోమవారం టీటీడీ నుంచి సత్యనారాయణ శర్మ తానాం గ్రామా నికి గ్రామానికి, వచ్చి గ్రౌండ్ లెవెల్ సర్వే చేశారు... అమ్మవారి ఆలయ అభివృద్ధికి సహకరించి టిటిడి నుండి నిధులు మంజూరయ్యే విధంగా కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీపు రాజుకు పరవాడ జడ్పిటిసి సభ్యులు పిఎస్ రాజుకు సంఘం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో అడ్డూరి శ్రీనివాసరావు,అడ్డూర అప్పారావు, అడ్డూరి శంకర్,అడ్డూరి శ్రీను, రాజేష్,అప్పారావు, రాజు, రామకృష్ణ,అప్పారావు, ఏ తాతబాబు,గాధాలమ్మ రజకుల సంఘం సభ్యులందరూ ఇందులో పాల్గొన్నారు.

## రెవిన్యూ అధికార్ల తో కలిసి నిజం నిగ్గుతేల్చిన ప్రజల మనిషి

### అనంతగిరి జడ్పీటీసీ దీసరి గంగరాజ



అనంతగిరి విజయభాను న్యూస్ : నంతగిరి మండలం ఎగువశోభ పంచాయతీ పొర్నపోదొర్ గ్రామ గిరిజనుల భూములు రైల్వేలైన్ రెండవ రోడ్డు విస్తరణలో నష్టపోతున్న బాధిత రైతుల భూములు రైల్వే అధికారులు,గుత్తెదారులు కలిసి ఏకపక్షంగా గిరిజనుల భూములను ఆక్రమణ చేసిన విషయంపై ప్రజలమనిషి అనంతగిరి జడ్పీటీసీ భాధిత ప్రజలతోకలిసి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో స్పందించిన రెవిన్యూ అధికార్లు రైల్వే అధికారులు మరియు గుత్తేదారులు, రైతులు సమక్షములో సర్వే చేయించి నిజం తెల్చిన జడ్పీటీసీ మరియు వివిధ పంచాయితీలా సర్పంచులు. ఈ సందర్భంగా జడ్పిటిసి దీసరి గంగరాజు గారు భాధిత ప్రజలపక్షాన మాట్లాడుతూ!! ఎగువశోభ పంచాయతీ పొర్నపోదొర్ గ్రామ గిరిజనులు చొంటరి భీమన్న పేరున సర్వే నెంబర్ 21లో 11 ఎకరాల 32 సెంట్లు.. సాగర సన్యాసి సర్వే నెంబర్ 20 లో 8 ఎకరాల 57 సెంట్లు భూములలోవెడల్పులు రోడ్ విస్తరణ చేయడం,మట్టిని పారబోయడం చేస్తుండగా స్థానిక రైతులు అడ్డుకోవడంతో రైల్వే అధికారులు గిరిజన రైతుల మధ్య చర్చ జరిగింది.? అనంతరం రెవెన్యూశాఖ అధికారులకు ఫిర్యాదు చేయడంతో జాయింట్ సర్వే నిర్వహించగా రైతుల జిరాయితీ భూములుగా నిర్ధారణ అయింది. ఈ భూముల!ఫారెస్ట్ భూములు ప్రభుత్వ భూములు కావని రెవెన్యూ సర్వేయార్లు చెప్పడం జరిగింది.దీనితో కంగుతిన్న రైల్వే అధికార్లు గుతేదార్లు వెను తిరిగారు. ఈ ప్రజాపోరాటం లో జడ్పీటీసీతో పాటు టోకూరు సర్పంచ్ కిల్లో మోస్య, ఎగువశోభ సర్పంచ్ కొర్రా సింహాద్రి, సిపిఎం నాయకులు గెమ్మెలదేవన్న వార్డు మెంబర్ పూజారి లక్ష్మన్,పాంగి దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### ఉక్కు సంకల్పం

బలిదానాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ కార్పొరేట్ల పాలు కానివ్వకూడదన్న దృఢ సంకల్పంతో కార్మికవర్గం రెండేళ్లుగా పోరాటాన్ని కొన సాగించడం శ్లాఘనీయం. 'ఎవ్వడురా అమ్మేది... ఎవ్వడురా కొనేది...' 'విశాఖ ఉక్కు... ఆంధ్రుల హక్కు... కేంద్రం సొత్తు కాదు...' అంటూ విశాఖ కేంద్రంగా సాగుతున్న నినాదాల మోత రాష్ట్రవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తూ... కేంద్రంలోని మోడీ సర్కారును నిలేస్తోంది. ప్రభుత్వ రంగాన్ని గంపగుత్తగా కార్పొరేట్లకు కట్టబెట్టడమో... మూసివేయడమో విధానంగా సాగుతున్న మోడీ సర్కారు ఏలుబడిలో ఒక ప్రభుత్వ రంగ సంస్థను అమ్మనివ్వబోమంటూ ఇంతకాలం పాటు సాగిన పోరాటంగా విశాఖ ఉక్కు ఇప్పటికే ప్రత్యేక చరిత్రను లిఖించింది. విశాఖ ఉక్కు పరిశ్రమ వస్తే ఉద్యోగాలు, ఉపాధి లభిస్తాయని, తమ బతుకులు బాగుపడతాయన్న సంకల్పంతో సాగిన పోరాటంలో... 1966లో 32 మంది ప్రాణత్యాగం చేశారు. 16 వేల మంది నిర్వాసితులు 22 వేల ఎకరాలను అతి చౌకగా కర్మాగారానికి ఇచ్చారు. ఎట్టకేలకు 1990లో ప్రారంభమైన పరిశ్రమ 2021-22 నాటికి వార్షిక టర్నోవర్ రూ.20 వేల కోట్లు, ఆ ఏడాది నికర లాభం రూ.945 కోట్లు సాధించింది. కోవిడ్ సమయంలో ఆక్సిజన్ అందక అనేక మంది ప్రాణాలు కోల్పోతున్న విపత్కర సమయంలో ఆక్సిజన్ సరఫరా చేసి, 'ఉక్కు కాదు.. ఊపిరి' అని నిరూపించుకుంది.

ప్రతికూల పరిస్థితుల్లోనూ ప్రగతిపథంలో పరిశ్రమను నడిపిన చరిత్ర, అనుభవం ఇక్కడి కార్మిక వర్గానికి, ఉద్యమ శక్తులకు ఉంది. దేశంలోని అన్ని ప్రభుత్వరంగ, ప్రైవేటు స్టీల్‌ప్లాంట్లకు సొంత గనులున్నా... అవి లేని ఏకైక పరిశ్రమ ఇది ఒక్కటే. అందువల్ల ఏటా సుమారు రెండు వేల కోట్లు అదనంగా విశాఖ స్టీల్ ఖర్చు చేయాల్సి వస్తోంది. విశాఖ ఉక్కుకు తక్షణమే సొంత ఇనుప గనిని మంజూరు చేయాలి. ఇప్పటి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రూ.58 వేల కోట్లు పన్నులు, డివిడెండ్ల పేరుతో ఈ పరిశ్రమ చెల్లించింది. ప్రభుత్వరంగంలో నడిస్తే కార్పొరేట్ సంస్థలకు భిన్నంగా... భవిష్యత్తులోనూ మరిన్ని వేలు, లక్షల కోట్ల రూపాయలు చెల్లించే అవకాశముంది. అప్పులు ఎగ్గొట్టిన బడా పెట్టుబడిదారులకు రూ.10 లక్షల కోట్లు రుణమాఫీ చేసిన కేంద్రం స్టీల్‌ప్లాంట్‌కున్న రుణాలు సుమారు రూ.30 వేల కోట్లను వెంటనే రద్దుచేయాలి. ప్రైవేటు పరిశ్రమల లాభాల కోసం విశాఖ ఉక్కును సామర్థ్యం మేరకు నడపకుండా అడ్డంపడే విధానాలకు కేంద్రం స్వస్తి చెప్పాలి. ప్లాంట్‌ను ప్రైవేట్‌కు అమ్మాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని ఇప్పటికైనా వెనక్కితీసుకోవాలి. విశాఖ ఉక్కుపై కేంద్రానికి ఎలాంటి హక్కు లేదని, ఉద్యమానికి రాష్ట్రప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని సిఎం మాటగా చెబుతున్నానని సోమవారం జరిగిన భారీ బహిరంగ సభలో రాష్ట్ర మంత్రి ప్రకటించారు. అయితే, అది ఆచరణ రూపం దాల్చాలి. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్ర ఎంపిలందరిని కూడగట్టి, బిజెపియేతర పార్టీల సహకారం కూడా తీసుకొని 'ఉక్కు'పై కేంద్రం వైఖరి వెనక్కి తీసుకునేలా ఒత్తిడి నిర్మించాలి. అందుకు చొరవ తీసుకోవాల్సింది రాష్ట్ర ప్రభుత్వము, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనే! వామపక్ష పార్టీలు అన్ని దశల్లోనూ ఈ పోరాటంలో ముందుంటున్నాయి. తెలుగుదేశం కూడా ఉద్యమంలో భాగస్వామి కావాలి. అందరూ ఏకమై కేంద్రం మెడలు వంచాలి. ప్రజా పోరాటాలతో ప్లాంట్‌ను సాధించినట్లుగానే... ప్రైవేటీకరణపై అంతిమ విజయాన్ని సాధించాలి. పోస్కోకు, ఎల్ఐసి, బ్యాంకుల సొమ్ము కొల్లగొట్టి దేశ ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేస్తున్న అదానీకి ప్లాంట్‌తోపాటు లక్షల కోట్ల రూపాయల విలువైన 22 వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్‌ను కట్టబెట్టాలని చూస్తున్న మోడీ సర్కారు యత్నాలను తిప్పికొట్టాలి. తెలుగు ప్రజల ఆత్మగౌరవ చిహ్నంగా ప్లాంట్‌ను ప్రభుత్వరంగంలోనే కాపాడుకోవాలి. ప్రతి దశలోనూ ప్రజా చైతన్యం వెల్లువెత్తడం.. నిరంకుశ పోకడలను తిప్పికొట్టడం ఈ పరిశ్రమ ప్రత్యేకత. తెలుగుగడ్డపై విశాఖ ఉక్కు పోరాటం... మొక్కవోని దీక్షకు... ప్రజా ఉద్యమ స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిపోతుంది.

## 14,15న డివిజన్ పరిధిలో రక్తదాన కార్యక్రమాలు

జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ పిలుపు

శ్రీకాకుళం, : ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా జిల్లాలో రక్తదానానికి స్వచ్ఛందంగా యువత ముందుకురావాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా రెడ్ క్రాస్ సంస్థ, లయన్స్ బ్లడ్ సెంటర్, న్యూ శ్రీకాకుళం బ్లడ్ సెంటర్,జెమ్స్ బ్లడ్ సెంటర్, పలాసలోని ప్రాణదాత బ్లడ్ సెంటర్, రాజాం జిఎంఆర్ కేర్ బ్లడ్ సెంటర్ సౌజన్యంతో రక్తదాన కార్యక్రమం ఈ నెల 14,15వ తేదీల్లో నిర్వహించ బడతాయని చెప్పారు. రెవిన్యూ డివిజన్ స్థాయిలో జరిగే ఈ రక్తదాన కార్యక్రమం జూన్ 14 ప్రపంచ రక్తదాతల దినోత్సవం రోజున శ్రీకాకుళంలో గల ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానం వెనుకనున్న యువ శిక్షణ కేంద్రంలో, పలాస సామాజిక ఆరోగ్య కేంద్రం లోనూ, 15న టెక్కలి జిల్లా ఆసుపత్రిలో రక్తదాన శిబిరాలు నిర్వహించబడ నున్నట్లు కలెక్టర్ వివరించారు.

కావున ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు, వివిధ సంఘాలు, పెద్దసంఖ్యలో యువత పాల్గొని విరివిగా రక్తదానం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఒకరి రక్తదానం వలన ఇరువురి ప్రాణాలను కాపాడవచ్చని గుర్తుచేశారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు జగనన్న భరోసా

– జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ చేసిన పద్మావతి




ఆరిలోవ (విజయభాను న్యూస్) : జీవీఎంసీ 8వ వార్డు పరిధి లో గల ఎండాడ హై స్కూల్ లో జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వైఎస్ఆర్సిపి మహిళ జోనల్ ఇంచార్జ్ బెందాళం పద్మావతి . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాటినుండి పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్నారని అందులో భాగంగా నాడు నేడు ద్వారా పాఠశాలల రూపురేఖల్ని మారుస్తూ కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దడమే కాకుండా ఇంగ్లీష్ మీడియం ను ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఆమె అన్నారు. జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా కానుక, అమ్మ ఒడి, వంటి అనేక కార్యక్రమాల ద్వారా ఈ నేటి బాలలందరినీ అత్యున్నతంగా తీర్చిదిద్దాలన్న సదుద్దేశంతో వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలుస్తారని పద్మావతి అన్నారు .జగనన్న సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకెళ్లడానికి నేటి బాలలే రేపటి భవిష్యత్తు అని ఆమె అన్నారు.

ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్న ముఖ్యమంత్రికి మీరంతా బాగా చదువుకొని జగన్ మామకు మంచి పేరు తీసుకురావాలని పిల్లలను ఉద్దేశించి ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ ఉపాధ్యాయులు పోలిరెడ్డి, రామ్మోహన్, గోపి, ఉమా, రాంబాబు, రాజు ,చంటి , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ సూర్యనారాయణ స్వామివారి సేవలో జబర్దస్త్ టీం

అరసవల్లి (విజయభాను న్యూస్) : ప్రత్యక్షదైవం ఆరోగ్య ప్రదాత అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని సోమవారం ఉదయం ప్రముఖ జబర్దస్త్ నటులు అప్పారావు, మోహన్, వినోద్ దర్శించుకున్నారు.వారికి ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారిని వీరు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించడం జరిగింది.వారికి శ్రీ స్వామి వారి తీర్థప్రసాదాలను ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ అందజేశారని ఆలయ ఈవో వి.హరి సూర్య ప్రకాష్ తెలిపారు.



# బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలిద్దాం

- బాలలంతా చదువుకునేలా కృషి చేద్దాం.
- బాలలపై సాగుతున్న సాంఘిక అన్యాయాలను వ్యతిరేకిద్దాం.
- బాల్య వివాహాలు వద్దే వద్దని చాటి చెబుదాం.
- మెంబర్ సెక్రటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జి వెంకట శేషమ్మ




విశాఖపట్నం (విజయభాను న్యూస్): బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలిద్దాం అని మెంబర్ సెక్రటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జి అయిన వెంకట శేషమ్మ పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం విశాఖపట్నంలోని ఆర్కే బీచ్ దగ్గర కాళీమాత టెంపుల్ ఎదురుగా ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలలంతా చదువుకునేలా కృషి చేద్దాం అని అన్నారు. బాలలపై సాగుతున్న సాంఘిక అన్యాయాలను వ్యతిరేకిద్దాం అని, బాల్య వివాహాలు వద్దే వద్దని ప్రతి ఒక్కరికి చాటి చెబుదామని, బాలల భవిష్యత్తు కోసం అందరూ కలిసి కృషి చేద్దామని కోరారు. బాల కార్మికుల విషయంలో జిల్లా న్యాయ సేవా సమితి సేవలను వినియోగించుకోవాలని ఆమె కోరారు.

కార్మిక శాఖకు చెందిన ఉప కార్మిక కమిషనర్ ఎం.సునీత మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై ప్రభుత్వం చేపట్టిన యాక్షన్ మంత్ జయప్రదంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ మేరకు జిల్లాలో ఒక టాస్కోఫోర్స్ను ఏర్పాటు చేసి 19 మంది బాల కార్మికులను గుర్తించడం జరిగిందన్నారు అలాగే తొమ్మిది మంది వీధి బాలలను కూడా గుర్తించామన్నారు గుర్తించిన బాల కార్మికులను, బాలలను బాలల సంక్షేమ కమిటీ ముందు ప్రవేశపెట్టడం జరిగిందని, బాల కార్మిక వృత్తి నుండి విముక్తులను చేసి వారికి పునరావాసం కల్పించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. బ్యాక్ మెసేజెస్ కోసం క్లైమ్ లను, సంబంధిత కార్మిక శాఖ అధికారుల వద్ద వేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, ఏపీ ఎస్ సి పి సి ఆర్ సభ్యులు జి సీతారాం, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటేశ్వరి, డి ఎల్ డి ఏ అధికారి పూర్ణిమ, డిసిపియు రమేష్, విశాఖ ఎన్జీవో ఫోరం అధ్యక్షులు డాక్టర్ శశి ప్రభ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అనేక ప్రభుత్వ శాఖల ప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రతినిధులు, జిల్లా టాస్కోఫోర్స్ కమిటీ సభ్యులు, ఐ సి డి ఎస్ సిబ్బంది ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకొని బాల కార్మిక వ్యవస్థ నిర్మూలిద్దామని నినాదాలు చేస్తూ విశాఖ తీరంలో ర్యాలీ నిర్వహించారు.


# రాష్ట్రంలో ప్రజలు బీజేపీ ని నమ్మరు

లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి



విజయనగరం (విజయభాను న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు ఎట్టిపరిస్థితుల్లోనూ బీజేపీ పార్టీ ని నమ్మరని బీజేపీ పార్టీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని అడ్డుపెట్టుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. సోమవారం విజయనగరం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ విశాఖ వేదికగా ఆదివారం జరిగిన మహాజన్ సంపర్క అభియాన్ సభలో బీజేపీ అగ్రనేత కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ రాష్ట్రంలో భూ దందాలు, మైనింగ్ అక్రమాలు,రైతుల ఆత్మహత్యలు, నకిలీ మందుల వ్యాపారాలు ఘోరంగా జరుగుతున్నాయని మండిపడ్డారని ఇన్నిఘోరాలు జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం ఎందుకు తగిన చర్యలు తీసుకోలేదని, కేంద్ర ప్రభుత్వ పథకాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి తన ఫోటోలు వేసుకుని ప్రచారం చేసుకుంటే ఉదాసీనంగా ఎందుకు వ్యవహరిస్తున్నారని భీశెట్టి ప్రశ్నించారు, రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రాష్ట్ర ప్రజలకు బీజేపీ తీరని అన్యాయం చేసిందని హోదా ఎందుకు ఇవ్వలేదని,వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధులు ఏమయ్యాయని,పోలవరం దుస్థితి కారణం ఎవరని,స్టీల్ ప్లాంట్ ప్రైవేటు,విశాఖపట్నం రైల్వే జోన్,విశాఖ మెట్రో పరిస్థితి పై అమిత్ షా ఎందుకు మాట్లాడలేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంని దేశంలో ఎక్కడైనా ప్రజలు నమ్మొచ్చని కానీ ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ ని ప్రజలు నమ్మ,ఓట్లు వెయ్యారని,ఇదే విషయం బీజేపీ పెద్దలకు కూడా తెలుసునని, నిజంగా రాష్ట్రం పై అమిత్ షా, మోడీ లకు ప్రేమ ఉంటే విభజన హామీలను వెంటనే అమలు చేయాలని భీశెట్టి డిమాండ్ చేశారు.నాయకుల స్వార్ధ రాజకీయాలకు యువత ఉపాదిలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు,ఈ సమావేశంలో మాతృభూమి సేవా సంఘం కార్యదర్శి ఇప్పలవలస గోపీ పాల్గొన్నారు,

## ఏయు విసితో వేణుమాధవ్ భేటీ




మద్దిలపాలెం (విజయభాను న్యూస్): ఆంధ్ర యూనివర్సిటీ విశాఖపట్నంలో ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ పి వి జి డి ప్రసాద్ రెడ్డి ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇన్చార్జ్ కర్రి వేణుమాధవ్, దేవి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈనెల 25న 50 సంవత్సరాల బీసీ ఉద్యమ నేత జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్యకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార శాఖ బీసీ సంక్షేమ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ కి బీసీ సంఘాల ఆధ్వర్యంలో స్వర్ణ కంకణ ధారణ కార్యక్రమానికి ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా కర్రి వేణుమాధవ్ మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సమగ్ర జనాభా గణనలో కుల గణన జరగాలని డిమాండ్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సమగ్ర కుల గణన జరగటానికి ఆమోదం తెలిపి జీవో తెప్పించిన మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ కి స్వర్ణ కంకణ ధారణ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల్లోని బీసీ ఉద్యమ నాయకులు హాజరు కానున్నారని తెలిపారు విసి ని కలిసిన వారిలో చిట్టూరి సర్వేశ్వరరావు, (తాతాజీ),రాజు ఉన్నారు

# కేంద్ర విద్యా శాఖమంత్రి

## రాజ్ కుమార్ రాజన్ సింగ్ కు ఘన స్వాగతం



గాజువాక (విజయభాను న్యూస్) : డిల్లీ నుండి విశాఖపట్నం వచ్చిన కేంద్ర బాహ్య వ్యవహారాలు, విధ్యా శాఖ మంత్రికి విమానాశ్రయంలో బీజేపి నాయకులు ఘణ స్వాగతం పలికారు. నరసింగరావు మాట్లాడుతూ మంగళవారం నగరంలో జరగబోయే రోజ్ గార్ యోజన (కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నియామకం) కార్యక్రమం నిమిత్తం వచ్చారని, పోర్టు కళావాణి సమావేశ మందిరంలో కార్యక్రమం ఉంటుందని అన్నారు. ప్రదాని మోదీ ప్రతి నెల 75 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగం కలిపిస్తున్నారని అన్నారు.

కార్య క్రమంలో నాయకులు బాల.రాజేశ్వరరావు గూటూరు శంకరరావు నాగేశ్వరరావు పేర్ల అప్పారావు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నవదుర్గ అమ్మవారి దీవెనలతో

## ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి



ములగాడ (విజయభాను న్యూస్) : పశ్చిమ నియోజక వర్గం జీవీఎంసీ 58వ వార్డ్ పిలకవానిపాలెం లో వెలసిన శ్రీ నవదుర్గమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో భాగంగా సోమవారం నిర్వహించిన ప్రత్యేకంగా నిర్వహించిన కుంకుమార్చన పూజా కార్యక్రమంలో విశాఖ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ చుక్క వరలక్ష్మి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రజలందరికి అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ప్రజలందరికి అమ్మవారి దీవనెలు ప్రసాదించాలని అమ్మవారిని ప్రార్ధించినట్లు తెలిపారు.

# స్వామి ఆలయ అభివృద్ధి కొరకు

## కలపాక సర్పంచ్ బొండా రూ.5116 విరాళం



పరవాడ (విజయభాను న్యూస్) : అనకాపల్లి జిల్లా పరవాడ మండలం నాయుడు పాలెం మరియు ముత్యాలమ్మ పాలెం గ్రామపంచాయతీ పరిధిలో హనుమాన్ నగర్ వద్దను నిర్మాణం జరుగుతున్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం అభివృద్ధి కొరకు పరవాడ మండలం కలపాక పంచాయతీ సర్పంచ్ బొండా కనకరావు 5116/ ఐదు వేల నూట పదహారు రూపాయలు తమ వంతు సాయంగా విరాళం అందజేశారు.. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులకు విరాళ మొత్తాన్ని అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు సర్పంచ్ బొండా కనకరావు కి కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో నాయుడు పాలెం సర్పంచ్ కూంద్రపు వరలక్ష్మి సీతారామయ్య, కలపాక పంచాయతీ కార్యదర్శి సుభాష్,ఈరుగుల లక్ష్మీప్రసాద్,సమ్మంగి సోమేశ్వర రావు,లాలం అప్పలనాయుడు, సమ్మంగి అప్పారావు,కోరంగి శ్రీనివాసరావు, కణితి చిన సోమేశ్వరరావు, సమ్మంగి అప్పలరావు,సమ్మంగి చంటి, తదితరులు పాల్గొన్నారు..

# త్రాగు నీరు లేక ఇబ్బంది పడుచున్న

## గొట్లెపాడు గ్రామస్తులు



అనంతగిరి విజయభాను, న్యూస్ అనంతగిరి మండలం గుమ్మకోట పంచాయతీ గొట్టేలపాడు గ్రామం లో మహిళా లు మంచి నీరు లేక చాలా ఇబ్బంది పడుతున్నాం కాలీ బిందెలు తో రోడ్డు పై నిరసన తెలిపుతున్న మహిళలు కోయిల్ సంస్థ ద్వారా మొన్నటి వరకు ఊట నీరు త్రాగడం జరిగింది అని ఇప్పుడు పైప్ లైన్ పాడయి పోవడం తో త్రాగు నీరు నకు చాలా ఇబ్బంది పడుతున్నాం అని మహిళలు తెలిపారు, మాకు త్రాగు నీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నా అధికారులు ఎవరు పట్టించు కోలేదు. గ్రామం లో మట్టి రోడ్డు NREGS పథకంతో చేయించారు. దానిపై సీసీ రోడ్డు వేస్తాం అన్నారు, మట్టి రోలింగ్ చేస్తాము అని అన్నారు ఏమి చేయడం లేదని తెలిపారు, ఇప్ప్రాపటికైనా అధికారులు స్పందించి, త్రాగునీరు ఇప్పంచమలసిందిగా మహిళలు ఎర్రమ్మ,లక్ష్మి,రాములమ్మ,గంగమ్మ, పైడితల్లి,నారాయణమ్మ, చంద్రమ్మ, కోరుతున్నారు,

# కొల్లకు మాతృవియోగం



- పుణ్యవతి మృతదేహం వద్ద నివాళలు అర్పిస్తున్న కోండ్రు మురళీమోహన్



- కొల్ల పుణ్యవతి



పుణ్యవతికి నివాళలు అర్పిస్తున్న కూన రవికుమార్

రాజాం (విజయభాను న్యూస్) : టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, సంతకవిటి మండల మాజీ ఎంపీపీ కొల్ల అప్పల నాయుడు మాతృమూర్తి కొల్ల పుణ్యవతి(95) ఆదివారం మృతి చెందారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమెకు రాజాం అమృత హాస్పిటల్ లో చికిత్సను అందించారు. చికిత్స పొందుతుండగానే ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. ఆమె భౌతిక కాయాన్ని సంతకవిటి మండలం మామిడి పల్లి గ్రామంలో అభిమానుల సందర్శనార్థం ఉంచారు. సోమవారం పెద్ద ఎత్తున టీడీపీ నాయ కులు మామిడిపల్లి చేరుకుని కొల్ల అప్పలనాయుడును పరామర్శించారు. పుణ్యవతి భౌతిక కాయం వద్ద నివాళలు అర్పించారు.

శ్రీకాకుళం జిల్లా టీడీపీ అధ్యక్షులు కూన రవికుమార్, మాజీ జడ్పీ చైర్మన్ చౌదరి బాబ్జీ, మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్, డాక్టర్ కరణం హరిబాబు, రాజాం అమృత హాస్పిటల్ ఎండీ గార రవిప్రసాద్, మాజీ ఎమ్మెల్యే తలే భద్రయ్య, సన్ రైజ్ ఆస్పత్రి ఎండీ తలే రాజేష్ తదితరులు కొల్ల అప్పలనాయుడును పరామర్శించారు.

# గతాన్ని పోల్చి చూడండి

## జీవీకే కిట్ల పంపిణీలో వైస్ ఎంపీపీ బూస అప్పలరాజు




పరవాడ (విజయభాను న్యూస్) : ముఖ్యమంత్రి జగన్ సారథ్యంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత విద్యారంగం లో వచ్చిన మార్పులు, అభివృద్ధిని గతంతో పోల్చి చూడాలని పరవాడ వైస్ ఎంపీపీ బూసా అప్పల రాజు అన్నారు. వాడచీపురుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

ఆకర్షణీయమైన దుస్తులు, నాణ్యమైన పాఠ్య, నోట్ పుస్తకాలు, బూట్లు, నిఘంటువు, బెల్ట్ తో పాటు రుచి కరమైన మధ్యాహ్న భోజనం పిల్లలకు అందిస్తూ గుణాత్మక విద్యను బాలలకు అందివ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో పాటుపడు తుందన్నారు. దీంతో ప్రైవేట్ పాఠశాలలపై ఆసక్తి తగ్గుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయుల బోధనా పద్ధతులు ప్రైవేట్ పాఠశాలల్లో కనపడదన్నారు.

పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు ఈ ఏడాది ఉత్తమ ఫలితాలు సాధించాయాంటే ప్రభుత్వ చొరవ, చర్యలే కారణమన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ బురద రాజు, పాఠశాల కమిటీ చైర్ పర్సన్ పద్మావతి, హెచ్ ఎం పి. కనకేశ్వర రావు, కమిటీ ప్రతినిధులు బిందు, సీనియర్ ఉపాధ్యా యులు రమేష్ బాబు, అప్పల నాయుడు, కూర్మారావు, అన్నాజీ రావు తదితరులు పాల్గొన్నారు..

# పరిహారం ఇవ్వాలని మత్స్యకారుల ధర్నా




కాకినాడ, విజయభాను న్యూస్ : రిలయన్స్ పరిహారం అన్ని గ్రామాలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మత్స్యకారుల ధర్నా చేశారు. గాడిమొగ రిలయన్స్ పైప్లైన్ వల్ల మత్స్య సంపద నాశనం అయిపోతుందని దానివల్ల జీవనాధారం కోల్పోయిన వారందరికీ పరిహారమివ్వాలని డిమాండ్ చేస్తూ పలు ప్రాంతాలకు చెందిన మత్స్యకారులు కాకినాడలోని ధర్నా చౌక్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ ధర్నాకు తెలుగు జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు, బిసి నాయకుడు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దింశెట్టి మాట్లాడుతూ వేట నిషేధ సమయంలో పలువురికి ప్రభుత్వం జీవనాధారం కోసం పరిహారాన్ని అందిస్తుందని అది కొంతమందికి మాత్రమే అందించారన్నారు. అలాగే రిలయన్స్ పైప్లైన్ వల్ల సముద్రంలో మత్స్య సంపద నాశనం అయి మరణిస్తుందని తద్వారా కూడా వచ్చే పరిహారం కూడా సకాలంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాకినాడ సెజ్ ప్రాంతంలో డ్రగ్ ఫార్మసీ కంపెనీని ఏర్పాటు చేస్తున్నారని దాని అనుమతులను రద్దు చేయాలని దానివల్ల ఆ ప్రాంతంలో ఉన్న మత్స్యకారులకు చాలా బాధలు పడతారన్నారు. ఆ డ్రగ్స్ పార్క్ నుంచి వెలువడే రసాయనాల వల్ల మత్స్య సంపద చచ్చిపోతుందన్నారు తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించి వారికి పరిహారమివ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్కు పెద్దింశెట్టి నేతృత్వంలో మత్స్యకారులు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సంగాడి వెంకటేశ్వరరావు, పొన్నాడ ధర్మారావు, మల్లాడి లోవ రాజు, ముసాసిని లోవరాజు, గేదెల దశరద రావు, సూరాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియ కార్యక్రమంలో పాల్గొని

## సంతాపం వ్యక్తం చేసిన మాజీ మంత్రి కొండ్రు



రాజాం (విజయభాను న్యూస్) : సంతకవిటి మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ తూర్పు కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కోళ్ల అప్పల నాయుడు మాతృమూర్తి పుణ్యవతి (85) ఆదివారం నాడు అనారోగ్యంతో మృతి చెందడంతో సోమవారం నాడు అంత్యక్రియ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్, ఈ కార్యక్రమంలో వంగర మాజీ జెడ్పీటీసీ బొత్స.బొత్సవాసుదేవ నాయుడు, సంతకవిటి మండల పార్టీ అధ్యక్షులు గట్టి.భాను, ఎం.పీ.టీసీ .వళ్లురు.గణేష్, జి.తిరుమలరావు, కర్నేన.మహేష్, కొంచాడ. త్రినాథరావు, జి.నారాయణ. రావు,వంగా వెంకటరావు,మరియు రాజాం నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు వేల సంఖ్యలో పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు.

# 13మంది పాత్రికేయుల పై కేసు నమోదు

## బాధితులకు అండగా ఉంటాం సీఐ శ్రీనివాస్

బిక్కవోలు (విజయభాను న్యూస్) : పొలాలు బాగు చేసుకుంటున్నా రైతులను బెదిరించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న 13 మంది పాత్రికేయులపై కేసు నమోదు చేసినట్లు అనపర్తి సిఐ విపత్తి శ్రీనివాస్ తెలిపారు ఆదివారం బిక్కవోలు పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన పాత్రికేయులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ పగలు ఎండ తీవ్రత వేడి గాలుల కారణంగా రాత్రి సమయంలో పొలాల్లోని ఎత్తు పల్లాలు సరిచేసుకుంటున్న రైతులను డబ్బులు ఇవ్వాలంటు డిమాండ్ చేయడమే కాకుండా వారిపై దౌర్జన్యం చేశారని రైతులు పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. సుమారు 15 మంది వచ్చారని డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారని తమ ట్రాక్టర్లు, జెసిబి తాళాలు దౌర్జన్యంగా లాక్కోవడంతో ఘర్షణ జరిగిందనీ దీనితో వారి వెంట తెచ్చుకున్న బటన్ స్టిక్కుల్తో దాడికి ప్రయత్నించగా గ్రామస్థుల సహకారంతో వారిని ఎదుర్కోవడం జరిగిందన్నారు. గత ఏడాదికాలంగా విలేకరుల ముసుగులో కొంతమంది వ్యక్తులు మండలంలో అక్రమ వసూళ్లకు పాల్పడుతూ డబ్బులు ఇవ్వని వారిపై ఇనుప రాడ్లు చూపించి భౌతికదాడులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోతున్నారు. కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లల మామిడాడకు చెందిన కర్రి రామకృష్ణారెడ్డి, మేడపాటి వీర వెంకట సత్యనారాయణ రెడ్డి, అమలాపురం జిల్లా రాయవరంకు చెందిన పాస్టర్ పలివెల ప్రసాద్, పందలపాకకు చెందిన రేపు సురేష్, బొమ్మ కంటి సుబ్బారావు, సొర్ల శ్రీనివాస్, పూలపల్లి కి చెందిన మద్దూరు వీరబాబు, కొమరిపాలెంకు చెందిన మల్లిడి వెంకట కృష్ణారెడ్డి, మెట్రో రాజశేఖర్ బలబద్రపురం గ్రామానికి చెందిన కొండేటి శ్రీమన్నారాయణ వ్యక్తులతో కలసి గత కొన్నేళ్లుగా మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ పేరుతో ఒక సంఘాన్ని రిజిస్ట్రేషన్ చేయించి మండల వ్యాప్తంగా దందాలకు పాల్పడు తున్నారన్నారు. లిఈ ముఠా బిక్కవోలులోనే కాకుండా పెదపూడి, రంగంపేట, రాయవరం మండలాల్లోనూ తమ దందాలను విస్తృతపరిచి అక్రమార్కుల వద్ద నుంచి భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారు.లి ఇది చాలా అమాయక రైతుల్ని, వ్యాపారస్తులకు లక్ష్యంగా బెదిరింపులకు పాల్పడి డబ్బులు ఇవ్వని వారి పై పరుష పదాలతో దూషించడమే కాకుండా దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని దర్యాప్తులో తేలిందన్నారు. వీరి భాధితులేవరైన ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చని వారికి తగిన భద్రత కల్పించి చర్యలు తీసుకుంటామని సి ఐ తెలిపారు కార్యక్రమంలో ఎస్సై పి. బుజ్జిబాబు ఉన్నారు.

## జీజీహెచ్ ఓపి సేవలు పెంపు పట్ల హర్షం

కాకినాడ, విజయభాను న్యూస్ : కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిరోజు మధ్యాహ్నం వరకే ఉండే ఓపి సేవలు తిరిగి సాయంత్రం 4 గంటల వరకు పెంపు పట్ల రాష్ట్ర 93 బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షులు మాకిరెడ్డి భాస్కర్ గణేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ డివిఎస్ఎల్ నరసింహ కాకినాడలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా మాకిరెడ్డి మాట్లాడుతూ ఉదయం చికిత్స నిమిత్తం వచ్చిన రోగులు అన్ని పరీక్షలు పూర్తి చేసే సరికి మధ్యానమ్ అవుతుందని తిరిగి ఆ పరీక్షలను చూపాలనుకుంటే వైద్యులు అందుబాటులో లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని ఈ నాలుగు గంటల వరకు ఆ పరీక్షలు చూసి వారు వైద్య సేవలు అందిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా మాకిరెడ్డి నరసింహంను శాలువా కప్పి అభినందించారు.

## ఎబివిపి ఉచిత శిక్షణ తరగతులు విజయవంతం

భీమునిపట్నం, విజయభాను న్యూస్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) ఆద్వర్యంలో మే 1 న తగరపువలస, శ్రీ కృష్ణ జూనియర్ & డిగ్రీ కాలేజ్ లో ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభమై నేటికీ 41 రోజులు విజయవంతంగా పూర్తి అయ్యాయనీ ఎబివిపి రాష్ట్ర ఎస్ ఎఫ్ డి కో కన్వీనర్ లొడగల అచ్చిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి విశాఖ జిల్లా కిషాన్ మోర్చ ఇంచార్జ్ ప్రసాద్ పట్నాయక్ పాల్గొని విద్యార్ధులకి సర్టిఫికెట్స్& స్పోకెన్ ఇంగ్లీష్ మెటీరియల్ అందజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎబివిపి ఆధ్వర్యంలో ఇటువంటి చక్కని కార్యక్రమాలు చేయడం మంచి విషయమనీ చెప్పారు. అంతే కాకుండా విద్యార్థుల సమస్యలు పై ఎబివిపి నిరంతరం పని చేస్తుందని తెలిపారు.

## ఐతంలో ముగిసిన 14వ “ఆంధ్ర బెటాలియన్ కంబైన్డ్ అన్యువల్ ట్రైనింగ్”

**– శ్రీకాకుళంలో వేడుకలు ఘనంగా జరిగాయంటూ కితాబిచ్చిన కమాండింగ్ ఆఫీసర్ అమిత్ బెనర్జీ**

**– విద్యార్థులు దేశ సంరక్షణ బాధ్యతలను తీసుకోవటం ఆనందదాయకం – కెప్టెన్ వంగ మహేష్.**



టెక్కలి (విజయభాను న్యూస్): 14వ ఆంధ్ర బెటాలియన్ ఎన్.సి.సి శ్రీకాకుళం వారు కంబైన్డ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ ఆదిత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజిమెంట్ టెక్కలి లో నిర్వహించినట్లు కమాండింగ్ ఆఫీసర్ అమిత్ బెనర్జీ తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం ముగింపు కార్యక్రమాలను, ఉదయం 8 గంటల నుండి 9.30 గంటల వరకు జరిగాయని, శ్రీకాకుళంలో వేడుకలు ఘనంగా జరిగాయని, కళాశాలలో 735 ఎన్.సి.సి క్యాడేట్స్, 30 మంది ఎన్జీవోస్, జేసివోస్ తో పాటు ఎన్.సి.సి అధికారులతో ఈ ట్రైనింగ్ క్యాంప్ నిర్వహించామన్నారు. తల సైనిక్ క్యాంప్, ఇంటర్ డైరెక్టరేట్ సర్వీస్ షూటింగ్ పోటీలకు మూడు జిల్లాలలో గల ఐదు బెటాలియన్ల నుండి ఎన్.సి.సి విద్యార్థులను ఎంపిక చేశామన్నారు. క్యాంప్ డిప్యూటీ కమాండెంట్, కెప్టెన్ డాక్టర్ వై పోలినాయుడు, అడ్జుటెంట్ కెప్టెన్ వంగ. మహేష్, సుబేదార్ మేజర్ సుభాష్ చంద్, ఇతర ఎన్.సి.సి అధికారులు తో పాటు ఐతం కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ నాగేశ్వరరావు, సెక్రెటరీ ఎల్.ఎల్ నాయుడు, డీన్ ప్రొఫెసర్ డి విష్ణుమూర్తి ఈ శిక్షణ క్యాంపును అన్ని వసతి ఏర్పాట్లను కల్పించినట్లుగా తెలిపారు. క్యాంపులో నిర్వహించిన వివిధ క్రీడలలో ప్రథమ ద్వితీయ, తృతీయ స్థానం వచ్చిన వారికి ఎన్.సి.సి మెడల్ తో పాటు ప్రశంసా పత్రాలను అందజేశామని, అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించామని తెలిపారు. అనంతరం కెప్టెన్ వంగ మహేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు దేశ సంరక్షణ బాధ్యతలను తీసుకోవటం ఆనందంగా ఉందని, విద్యార్థులందరూ ఉన్నతమైన స్థానంలో నిలవాలన్నారు.

## క్యాన్సర్ బాధితునికి అండగా సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి

– సింగుపురం హైస్కూల్ పూర్వపు విద్యార్థులు ఉదారత



శ్రీకాకుళం రురల్ /సింగుపురం (విజయభాను న్యూస్) : శ్రీకాకుళం రూరల్ పరిధిలో సింగుపురం గ్రామానికి చెందిన సింగపు దుర్గారావు టైలరింగ్ చేసుకుంటూ, తమ్ముడు ప్రైవేట్ పాఠశాలలో చేస్తూ జీవిస్తున్నారు. వీరికి తోడుగా మూడో వ్యక్తి లేరు. దుర్గారావు నోటి క్యాన్సర్ బారిన పడటంతో గడిచిన నాలుగు నెలల్లో రెండు సార్లు శస్త్రచికిత్స చేసారు. ఉన్నదంతా క్యాన్సర్ పరీక్షలకు, శస్త్రచికిత్సలకు, మందులకు అయిపోగా, నాలుగు నెలలు నుండి సంపాదనలేదు. ఇప్పుడు మందులకు కూడా చాలా ఇబ్బంది పడుతున్నారు. దుర్గారావు, తమ్ముడు గంగరాజు పదవతరగతి 2004 బ్యాచ్ సింగుపురం హైస్కూలో కలిసి చదువుకున్న విద్యార్థులుతో పాటూ సిక్కోలు స్వచ్ఛంద సేవాసమితి తరుపున సోమవారం 32,500 రూ,, ఆర్థిక సహాయాన్ని అందించి తోటి విద్యార్థి కుటుంబం కష్టాల్లో ఉంటె, మేమున్నాం అనే భరోసా ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ ఇలాగే కలిసికట్టుగా తమ కుటుంబ సభ్యునిలా భావించి ఎవరికి కష్టం వచ్చినా అందరు సహాయం అందిస్తే ఎవరూ ఏ సమస్యతో బాధపడరని సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగరాజు స్నేహితులుతోపాటు సంస్థ సభ్యులు గన్నిరాజు, లక్ష్మణ్, అవినాష్, చరణ్ పాల్గున్నారు.

## కరెంటు కోతతో నిద్ర కరువు అవుతున్న 48వ వార్డు ప్రజలు

**– విద్యుత్ కోతలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఎలక్ట్రికల్ ఏఈ భాగ్యషాలిని కోరిన గంకల కవిత అప్పారావు**

**– వార్డులో నూతనంగా ట్రాన్స్ఫార్మర్ లు ఏర్పాటు చేయాలనీ వినతి పత్రం అందజేసిన గంకల**



మురళీనగర్ (విజయభాను న్యూస్): గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ 48వ వార్డ్ కొండవాలు ప్రాంతంలో వేసవి కాలం దృష్యా రాత్రి పూట కరెంటు కోతతో వార్డు ప్రజలు నిద్ర కరువు అవుతున్నారని 48వ వార్డ్ కార్పొరేటర్, భారతీయ జనతా పార్టీ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు అన్నారు. ఈ విషయమై ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని, వార్డులో నూతనంగా ట్రాన్స్ఫార్మర్ లు ఏర్పాటు చేసి వార్డు ప్రజలకు విద్యుత్ కోతలు నుంచి ఉపశమనం కల్పిం చాలని స్థానిక మురళీనగర్ ఎలక్ట్రికల్ ఏ ఈ భాగ్యషాలిని సోమవారం నాడు ఆమె కార్యాలయంలో 48వ వార్డ్ కార్పొరేటర్, భారతీయ జనతా పార్టీ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు మాట్లాడుతూ 48వ వార్డులో గల ఇందిరా నగర్ –1,జై భారత్ నగర్,శ్రీనివాస్ నగర్,పలానాటి కాలనీ,శివలింగ పురం,నీలకంఠ నగర్,రామకృష్ణ నగర్,బాపూజీ నగర్ ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురి అవుతు తరచూ విద్యుత్ కోతలతో జనాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని,దంచి కొడుతున్న ఎండలకు కరెంట్ కోతలు తోడవడంతో జనం అల్లాడిపోతున్నారని,పెరుగుతున్న ఎండ వేడిమికి విద్యుత్ కోతలు తోడు అవ్వడంతో 48వ వార్డు ప్రజలు తరచూ నిద్ర కరువు అవుతు వడదెబ్బకు గురి అవుతున్నారని,పగటి పూట రోజు వారి కూలీ పనులకు వెళ్లి రాత్రి ఇంటికి వచ్చాక నిద్రించే సమయంలో కరెంట్ కోతలు తోడవడంతో జనం అల్లాడిపోతు ఇంట్లో ఉండలేక,బయటికి రాలేక సతమతమవుతున్నారని అన్నారు.దీనికి తోడు రాత్రులు ఆరు బయట,మేడ మీద పడుకునే వాళ్ళ ఇండ్లలో చిల్లర దొంగలు పడి దొంగతనాలు చేస్తున్నారు.రాత్రి పూట కరెంట్ కోతతో నిద్ర కరువవుతూ ఫలితంగా ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నారు.కంటి మీద కునుకు లేని రాత్రులు గడుపుతున్నారు. ప్రతి రోజూ రాత్రి వేళలో కనీసం మూడు నుంచి నాలుగు గంటల పాటు విద్యుత్ కోతలు అమలు చేస్తున్నారు. విద్యుత్ శాఖ ముందస్తు చర్యలు లేకపోవడ వల్లే సంక్షోభం ఏర్పడింది. ఓ వైపు విద్యుత్ చార్జీలు పెంచుతూ ప్రజలపై భారం మోపుతున్న సర్కారు, నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయలేక చేతులెత్తేస్తుంది. వారం రోజుల నుంచి జిల్లాలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉష్ణోగ్రతలు పెరిగిపోవడతో విద్యుత్ వినియోగం అధికమైంది. ఫ్యాన్లు, ఏసీలు, కూలర్ల వినియోగం పెరిగిపోయింది. దీంతో రాత్రి, పగలు తేడా లేకుండా కోత విధిస్తున్నారు. కరెంట్ ఎంత సేపు తీస్తారో ఎప్పుడు తీస్తారో తెలియని పరిస్థితి నెలకొంది.రాత్రి పూట ప్రజలు ఎన్నో రకాల ఇబ్బందులకు గురి అవుతూ రాత్రి వేళలో ప్రజాప్రతినిదిగా ఎన్నో ఫోన్ కాల్స్ వస్తున్నాయని ఇప్పటికే వార్డునకు మూడు ట్రాన్స్ఫార్మర్ లు ప్రతిపాదించడం జరిగిందని కానీ ఇప్పటి వరకు వాటికి ఏర్పాటు చేయలేదని కావున వార్డులో ఒక్కసారి పర్యటన చేసి ప్రజల కష్టాలను నేరుగా చూసి విద్యుత్ కోతలను తగ్గించి ప్రజల కష్టాలకు చమర గీతం పాడాలని కోరుకుంటున్నాను అని వినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు.

ఈ విషయమై ఎలక్ట్రికల్ ఏ ఈ సానుకూలంగా స్పందించారని,సమస్యపై పర్యటన చేసి ప్రత్యామ్నాయ చర్యలు చెప్పడతామని హామీ ఇచ్చినట్లు గంకల కవిత అప్పారావు తెలిపారు.ప్రజల సమస్య పై తక్షణమే స్పందించి ఎలక్ట్రికల్ అధికారులను కలిసి వినతి పత్రం అందజేసిన గంకల కవిత అప్పారావు పట్ల గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా శ్రీ ఎర్నిమాంబ అమ్మవారి ఆలయ శిఖర ప్రతిష్ట

**- ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి**

**- భక్తుల సౌకర్యార్థం షెడ్డు నిర్మాణం చేపడతామని ఆడారి ఆనంద్ హామీ**





జ్ఞానాపురం (విజయభాను న్యూస్): విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలో ఉన్న అజ్ఞానాపురంలో కొలువైయున్న శ్రీశ్రీశ్రీ ఎర్నిమాంబా అమ్మవారి ఆలయ శిఖర ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వెస్ట్ నియోజకవర్గం సమన్వ యకర్త, స్టేట్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో జ్ఞానాపురం శ్రీ ఎర్నిమాంబ అమ్మవారి ఆలయానికి ఏర్పాటు చేసిన ఆలయ శిఖర ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో టిటిడి చైర్మన్, ఉమ్మడి విశాఖ వై యస్ ఆర్ సీపీ రీజనల్ కో–ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశాఖ ప్రజల ఇలవేల్పు, కోర్కెలు తీర్చే కల్పవల్లి గా పేరుగాంచిన శ్రీ ఎర్నిమాంబ అమ్మవారి దర్శనానికి ప్రతీ ఆదివారం మరియు మంగళవారం రోజుల్లో వేల సంఖ్యలో భక్తులు మొక్కుబడులు చెల్లిస్తూ అమ్మవారి సేవలో పాల్గొంటారు. భక్తులకు సరైన సదుపాయాలు కల్పించుటలో భాగంగా ఆలయ శిఖరంతో పాటు కాంపౌండ్ వాల్ నిర్మించారు. తదుపరి 50 అడుగుల వరకు భక్తులు ఎండబారిన పడకుండా షెడ్ నిర్మాణం చేపడతానని ఆడారి ఆనంద్ కుమార్ హామీ ఇచ్చారు. అనంతరం భక్తులకు భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిం చారు.



ఈ కార్యక్రమం లో దక్షిణ నియోజ కవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, స్టేట్ ఫిషరీస్ చైర్మన్ కోలా గురువులు, ఎమ్మెల్సి వరుదు కళ్యాణి మేడం, మాజీ శాసన సభ్యులు, స్టేట్ అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్మన్ కొల్లి సింహాచలం, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, వైస్సార్సీపీ జీవీఎంసీ కార్పొరేటర్లు, జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్స్, జేసీస్ ఇంచార్జ్ లు, వార్డ్ ప్రెసిడెంట్స్, స్టేట్ మరియు జిల్లా నాయకులు, స్టేట్ డైరెక్టర్స్, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన మనందరి బాధ్యత




ఆరిలోవ (విజయభాను న్యూస్): బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ఐక్య రాజ్య సమితి ప్రత్యేక విభాగం వరల్డ్ లేబర్ ఆర్గనైజేషన్ ( డబ్ల్యూ ఎల్ ఓ) 2002. లో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేఖ దినాన్ని జూన్ 12గా నిర్ణయించింది .ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బాల వికాస ఫౌండేషన్ సంస్థ అధ్వర్యంలో సోమవారం ఉదయం చిన గది లి మండల తహసీల్దార్ కార్యలయం వద్ద గల బాలికల వసతి గృహం లో కార్య క్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా బాల వికాస ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి నర వ ప్రకాశ రావు మాట్లాడుతూ ప్రపంచం లో సమాజినికి సవాలుగా బాల కార్మిక వ్యవస్థ విస్తరిస్తోంది. దీనికి భారత దేశం మినహాయింపు కాదు అనీ ఈ స్థితికి ముఖ్య కారణం పేదరికం.అమాయకత్వం అని సమాజం లో వెనుకబడిన వర్గాలకు చెందిన వారే బాల కార్మికు లు గా ఉన్నా రని అన్నారు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రస్తుతం ఉన్న చట్టా లు త్రికరణ శుద్ధిగా ప్రభుత్వాలు నిజాయితీగా అమలు చేయవలసిన బాధ్యత తో పాటు సమాజం పై కూడా ఉందిని ఉచిత నిర్భంద విద్యా హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరారు.పిల్లలు ఉండవలసింది పాటశాలల్లో అని వారు పాఠశాలలో లేకుంటే బాల కార్మి కు లే అని అన్నారు..

ఈ సందర్భంగా బాలికలకు పలు రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు ఈ సమావేశం లో డాక్టర్ బాబ్జీ.గృహం పర్య వెక్షన అధి కారిని ఏ వి.సునీత. టీచర్స్ రమణమ్మ...కే.సరస్వతి. జి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదు దారులు సంతృప్తి చెందేలా జేకెసి

**-ఇతర శాఖల సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి - మున్సిపల్ కమిషనర్లు, తాసిల్దార్లు, ఎంపీడీఓలదే బాధ్యత**

**- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి**



విజయనగరం(విజయభాను న్యూస్): జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఫిర్యాదు దారులను సంతృప్తి పరచడం చాలా ముఖ్యమని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. శత శాతం సంతృప్తి చెందేలా అధికారులు కృషి చేయాలని కోరారు. అందిన ప్రతీ ఫిర్యాదును పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమంపై మండల, జిల్లా స్థాయి అధికారులంతా ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఆదేశించారు.మండల ప్రత్యేకాధికారులు, ఆర్‌డిఓలు, తాశిల్దార్లు, ఎంపిడిఓలు, ఎంఈఓలు, మండల ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టరేట్ నుంచి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగనన్నకు చెబుదాం (జెకెసి), నాడూ–నేడు, గడప గడపకు మన ప్రభుత్వం, ఫ్యామిలీ ఫిజీషియన్, ఎస్.డబ్ల్యు.పి.సి. సెంటర్ల నిర్వహణ, ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణం తదితర అంశాలపై మండలాల వారీగా సమీక్షించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఫిర్యాదులను పరిష్కరించే విధానంలో మార్పు రావాలని స్పష్టం చేశారు. ఫిర్యాదుదారులు శతశాతం సంతృప్తి చెందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకోవాలని, సూచించారు. అసంతృప్తిని వ్యక్తం చేసే వారి సంఖ్య క్రమంగా ఎందుకు పెరుగుతుందో పరిశీలించాలని ఆదేశించారు. కొంతమంది ఈ కార్యక్రమాన్ని నిర్లిప్తంగా తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఫిర్యాదు అందినా, తమ శాఖకు సంబంధం లేదన్న కారణంతో తిరస్కరించడం సరి కాదని, ఇతర శాఖలను సమన్వయము చేసుకొని వాటిని పరిష్కరించాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, తాశిల్దార్లు బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. నిర్లక్ష్యము వహిస్తే మండల స్థాయి అధికారుల పైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్ఓ ఎం.గణపతిరావు, సిపిఓ బాలాజీ, జిల్లా అధికారులు, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబటి శైలేష్ జన్మదిన వేడుకలు

## - శుభాకాంక్షలు తెలియజేసిన నగర ప్రముఖులు,
## - శైలేష్ మిత్రమండలి ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు




విశాఖపట్నం (విజయభాను న్యూస్): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, ఎయిర్ పోర్ట్ అధారిటీ అడ్వైజరీ కమిటీ మెంబర్ అంబటి శైలేష్ పుట్టినరోజు వేడుకలు పార్టీ నాయకులు మిత్రులు అభిమానులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. శైలేష్ మిత్రమండలి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం వి వి సత్యనారాయణ ఇతర ప్రముఖులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు, ఆనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం లో పాల్గొని రక్తదానం చేసిన దాతలకు ధృవపత్రాలను అతిథులు చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ నగర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు, సీతంరాజు సుధాకర్, గన్నమనేని వెంకటేశ్వరరావు (జీ వి) , జివిఎంసి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ , జివిఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనొక్, ప్రభుత్వ సలహాదారుడు మిలీనియం శ్రీధర్ రెడ్డి, వైసీపీ యువజన విభాగం విశాఖ అధ్యక్షుడు ఆళ్ల శివగణేష్, కార్పొరేటర్లు కఠారి అనిల్ కుమార్ రాజు, ఆళ్ల లీలావతి, నీలి రవి, కిరణ్ రాజు, సంపంగి శ్రీనివాస్, నాగేంద్ర, కాశీ విశ్వనాథ్, సతీష్ వర్మ, మరియు శైలేష్ మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.





# డయల్ యువర్ మేయర్" కు 15, "జగనన్న కు చెబుదాం"కు 88 వినతులు



విశాఖపట్నం, జూన్-12:- "డయల్ యువర్ మేయర్" కు 15, "స్పందన"కు 88 ఆర్జీలు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో "డయల్ యువర్ మేయర్", "స్పందన" కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ "డయల్ యువర్ మేయర్" కార్యక్రమంలో 15 ఆర్జీలు వచ్చాయని, వాటిలో విభాగాల వారీగా ఇంజినీరింగ్ కు 7, టౌన్ ప్లానింగ్ కు 5, డిసి(రెవెన్యూ) కు 1, పబ్లిక్ హెల్త్ కు 1, యుసిడి కు 1 వచ్చాయి. అలాగే "జగనన్న కు చెబుదాం" లో మొత్తం 88 ఫిర్యాదులు వచ్చాయని, వాటిలో రెండవ జోన్ కు 11, మూడువ జోన్ కు 10, నాల్గవ జోన్ కు 6, ఐదవ జోన్ కు 10, ఆరువ జోనుకు 26, ఏడవ జోన్ కు 3, ఎనిమిదివ జోన్ కు 3, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 19 ఫిర్యాదులు, మొత్తము 88 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీటిలో పరిపాలన %ట% అక్కౌంట్స్ కు 4, రెవెన్యూ కు 4, పబ్లిక్ హెల్త్ కు 6, టౌన్ ప్లానింగ్ కు 42, ఇంజినీరింగ్ కు 27, యుసిడి కు 5 ఫిర్యాదులు వచ్చాయి. , వాటిని పరిశీలించి ఆ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న "జగనన్న కు చెబుదాం" కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరిస్తున్న వినతులు, సలహాల అంశాలపై ఆయా విభాగాధిపతులు చేపట్టిన చర్యలకు సంబంధించి వివరాలతో కూడిన సమాచారంతో..., తరువాత వారం వచ్చే "జగనన్న కు చెబుదాం" కార్యక్రమానికి ముందుగా సమర్పించవలసిన వివరాలుతో ఆయా విభాగాధిపతులు సిద్ధం చేయాలని కమిషనర్ తెలిపారు. ఆయా వివరాలను తరువాత వారంలో సమర్పించడం వలన నిర్ణీత సమయంలో ఎన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నదీ, లేనిదీ తెలుసుకోవడానికి వీలుగా ఉంటుందని ఆయన అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డాక్టర్ వై. శ్రీనివాస రావు, డాక్టర్ వి సన్యాసి రావు, ప్రధాన ఇంజినీర్ రవికృష్ణ రాజు, సిఎంఓహెచ్ డాక్టర్ నరేష్ కుమార్, కార్యదర్శి నల్లనయ్య, డిసి(రెవెన్యు) ఫణిరామ్, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రావు, ఎఫ్.ఎ & ఎ.ఓ మల్లికాంబ, డిపిఓ చంద్రిక, పర్యవేక్షక ఇంజినీర్లు కెవిఎన్ రవి, వినయ్ కుమార్, వేణుగోపాల రావు, కృష్ణారావు, గోవింద రావు, రామ్మోహన్ రావు, డిపిఓ చక్రధర్, పి.ఓ.(యుసిడి) సూర్య కళ, డిసిపిలు, ఎసిపిలు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు సంతృప్తి చెందేలా స్పందన అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి

కాల పరిమితి లోగా అర్జీలను పరిష్కరించాలి.
రీఓపెన్ అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించండి.
- జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. శ్రీనివాసమూర్తి.



విశాఖపట్నం, :- ప్రజలు సంతృప్తి చెందేలా స్పందన అర్జీలను నాణ్యత గా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. శ్రీనివాసమూర్తి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఆయన పాల్గొని జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా డి ర్ ఓ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన వెబ్ సైట్ లో నమోదైన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వచ్చిన ప్రతి అర్జీని 24 గంటల్లోగా పరిశీలించి సంబంధిత అధికారులకు పంపాలన్నారు. పోర్టల్లో వచ్చిన అర్జీలను గడువులోగా పరిష్కరించాలన్నారు. జగనన్నకి చెబుదాం అర్జీలు రీ ఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్ ఎల్ ఎ పీరియడ్ అవ్వకముందే పిటిషన్ దారునితో మాట్లాడి వారికి వివరాలు తెలియజేసి పరిష్కరించాలన్నారు. ఎండోర్స్మెంట్ చేసేటప్పుడు అధికారులు దానిని నిర్ధారించి చేయాలన్నారు. అర్జీదారునికి ఇచ్చే సమాధానం పూర్తి వివరాలుతో ఉండాలన్నారు . అసంపూర్తిగా లేకుండా చూడాలన్నారు. అధికారులు తమకు అందిన దరఖాస్తులను పూర్తిగా చదివి, ఒకవేళ అది తమ శాఖకు సంబంధించింది కానట్లయితే దానిని సంబంధిత అధికారులకు పంపాలని, ఇటువంటి దరఖాస్తులను మానిటర్ చేయాలని అధికారులకు సూచించారు. జీవీఎంసీకి అర్జీలు అధికంగా వస్తున్నాయని, ఇంప్రూవ్మెంట్ చేయాలని తెలిపారు. గడువు తీరినప్పటికి వివిధ శాఖల లో అర్జీలు పెండింగ్ లో ఉండడం పై ఆరా తీశారు. అందరు విభాగాధిపతులు ప్రజల నుంచి వచ్చే అర్జీలు పట్ల అత్యంత శ్రద్ధ వహించి పరిష్కారం చూపాలన్నారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జరిగే జగనన్నకు చెబుదాం కార్యక్రమంతో పాటు

సచివాలయాల్లో ను, బీజగనన్నకు చెబుదాం వెబ్సైట్ ద్వారా, జగనన్నకు చెబుదాం లో 1902 నంబర్ కు ప్రజలు సమస్యలను తెలియ చేయడం జరుగుతోందన్నారు. ఈ సమస్యలను అన్నింటినీ గడువు లోపు నాణ్యతతో పరిష్కరించాలని, 1902 కు కాల్ చేసిన సమస్యలు సంబంధించిన శాఖల అధికారులకు పుష్ చేయబడతాయని, ఎప్పటి కప్పుడు ఈ లాగిన్స్ ఓపెన్ చేసుకుని సమస్యలను చూస్తూ ఉండాలని డిఆర్ఓ అన్నారు. సచివాలయాల స్థాయిలో ఇంకా ఈ సమస్యలను చూడడం లేదని, మండల స్పెషల్ ఆఫీసర్ లు, తహశీల్దార్లు, ఎంపిడివో లు, జడ్పీ సీఈవో లాగిన్ ఓపెన్ చేసి సమస్యలను చూసేలా సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించాలని

డి ర్ ఓ సూచించారు. వచ్చిన సమస్యలను అర్జీదారుడు సంతృప్తి చెందేలా గడువు లోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యలు రీ ఓపెన్ కాకుండా ఆయా శాఖల జిల్లా అధికారులు ఆడిట్ నిర్వహించాలని అన్నారు. మెరుగైన అర్జీల పరిష్కారం కొరకు జగనన్నకు చెపుదాం పై వర్క్ షాప్ త్వరలో నిర్వహించబడుతుందని కావున అన్ని శాఖల అధికారులు తమ శాఖ వివరాలు అన్నిటినీ సిద్ధం చేసి అందజేయాలని ఆదేశించారు. అనంతరం ప్రజల దగ్గర నుండి జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ శ్రీనివాసమూర్తి విజ్ఞప్తులు స్వీకరించారు. సోమవారం స్పందన కార్యక్రమంలో 144 విజ్ఞప్తులు అందాయి.

# పేదల చెంతకు ప్రభుత్వ విద్య

## సర్కారీ పాఠశాలల విద్యార్థులు ఉన్నత స్థానాలలో నిలదొక్కోవాలి
## ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం



ఆముదాలవలస : ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉచిత విద్యను అందించడానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. సోమవారం పొందూరు మండలం కింతలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. జగనన్న ఆణిముత్యాలు పథకంలో భాగంగా ఇటీవల పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ ఘనపరిచిన పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులకు నగదు బహూకరణ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సభాపతి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉచిత విద్యను ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేద విద్యార్థుల తల్లిదండ్రులకు వారి పిల్లల చదువులు భారం కాకూడదనే ఉద్దేశంతోనే వారికి అమ్మ ఒడి పథకం కింద ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు, వారి పిల్లలకు అవసరమైన స్కూల్ బ్యాగ్స్, బుక్స్, టై, బెల్టు, షూలతో పాటు వారికి అవసరమైన అన్ని వస్తువులను ప్రభుత్వమే ఉచితంగా సమకూరుసుందన్నారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు కార్పొరేట్ విద్యాసంస్థల తరహా రూపు రేఖలు ఏర్పడ్డాయన్నారు. వేలాది కోట్లు ఖర్చుపెట్టి సర్కారీ పాఠశాలలకు ఈ పథకం ద్వారా మౌలిక వసతులు కల్పనకు కంకణం కట్టుకున్న ఘనత జగన్మోహన్ రెడ్డి కి దక్కిందన్నారు. పాఠశాలల ఆధునీకరణ, సుందరీ కరణ ద్వారా ప్రభుత్వ పాఠశాలలో కొత్త రూపును సింగారించుకున్నాయన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం సంక్షేమం ప్రభుత్వానికి నాలుగు కళ్ళు లాంటివన్నారు. విద్యారంగం అభివృద్ధికి పటిష్టమైన చర్యలతో, విద్యార్థులకు చక్కని భవిష్యత్తు అందించే ప్రణాళికలతో ప్రభుత్వం ముందు అడుగు వేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్రమేపి విద్యార్థుల ప్రవేశాల సంఖ్య పెరుగుతున్నాయన్నారు.

# విద్య వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులే ధ్యేయం

## - పలు అభివృద్ధి భవనాలు ప్రారంభం - డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు, మంత్రి గుడివాడ అమర్



నాతవరం (విజయభాను న్యూస్): విద్య వ్యవస్థలో సమూలమైన, విప్లవాత్మకమైన మార్పుల కోసం విద్య దీవెన, వసతి దీవెన , అమ్మ ఒడి, నాడు - నేడు, గోరు ముద్ద, వంటి పథకాలను అందిస్తూ కార్పొరేట్ విద్యా వ్యవస్థకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను రూపొందిస్తున్నామని, ప్రతి పేదవాడి బిడ్డకి నాణ్యమైన విద్యను అందిస్తున్నా ఘనత వైసీపీ ప్రభుత్వ నీదే అని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. నాతవరం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జగన్న విద్యా కానుక కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్ధులకు మంత్రి అమర్నాథ్, స్థానిక శాసన సభ్యులు ఉమ శంకర్ గణేష్, జిల్లా కలెక్టర్ లతో కలిసి విద్యార్ధులకు కిట్లను పంపిణి చేశారు. దివంగత నాయకుడు జామిల్ ఆలోచనలకు అనుగుణంగా ఈ రోజున నాతవరం లో అభివృద్ధి భవనలు రూపుదిద్దుకున్నాయని, అయన లేని లోటు తీర్చి ప్రజలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.




**అభివృధి భవనాలుప్రారంభం....**

మండలంలో 1.65 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన ప్రాధమిక అరోగ్య కేంద్రాన్ని, 40 లక్షల రుపాయలతో నిర్మించిన సచివాలయ భవనం, 21.80 లక్షల రూపాయలతో సిద్ధం చేసిన రైతు భరోసా కేంద్రాన్ని మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎమ్మెల్యే గణేష్, కలెక్టర్ రవి పఠాన్ స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ, భారత రత్న బి. అర్. అంబేత్కర్ విగ్రహాలకు మంత్రులు ముత్యాల నాయుడు, అమర్నాథ్, ఎమ్మెల్యే గణేష్, కలెక్టర్ రవి పఠాన్, స్థానిక నాయకులు , ప్రజా ప్రతినిధులతో కలిసి పూల మాలలతో నివాళులర్పించారు. నాతవరం లోని శ్రీశ్రీశ్రీ నల్ల గొండమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీశ్రీశ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్టకు హాజరై సీతారాములవారిని దర్శించుకున్నారు. తదుపరివారు ఆలయ కమిటీ వారు ఉప ముఖ్యమంత్రిని ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చక్కని పథకాలు ప్రవేశపెట్టి చదువుకి అధిక ప్రాముఖ్యత ఇచ్చారని, పిల్లలకు పౌష్టికాహారం అందించడం, ట్యాబులు పంచి విద్యను ప్రోత్సహించడం అనేక రకాలుగా పిల్లలకు అన్ని అందజేస్తూ వారి భవిష్యత్తు ఉన్నత శిఖరాలు చేరుకునే విధంగా కార్యక్రమాలు తీర్చితున్నారు. పిల్లల భవిష్యత్తులో విదేశాలకు వెళ్లి చదువుకోవడానికి కూడా వెసులుబాటుగా కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. జిల్లా కలెక్టర్ రవి ఫఠాన్ మాట్లాడుతూ నూతన జిల్లాలో ఇద్దరు మంత్రుల సహాయ సహకారాలు ఎనలేనివని, ప్రభుత్వం చేపట్టిన నాడు నేడు రైతు భరోసా కేంద్రాలు పీహెచ్సీ సెంటర్లు అన్ని సమకూర్చి గ్రామాలను అభివృద్ధి చేసేలా అన్ని చర్యలు చేపడుతుందని.అనకాపల్లి జిల్లా ఏర్పడిన తర్వాత నిరంతరం అందరూ శ్రమిస్తున్నారని ముఖ్యంగా గ్రామ సచివాలయాలు పాత్ర చాలా ఉందని తెలిపారు.

జిల్లాలో మొత్తం జగనన్న విద్యా కానుక ద్వారా 1473 ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలలో విద్యా కానుక కిట్లను పంపిణీ చేయడం జరుగుతున్నది. జగనన్న విద్యా కానుక కిట్లలో ఇస్తున్న కానుకలు1.అచ్చు పుస్తకాలు ప్లస్ వర్క్ బుక్కు, 2.నోట్ పుస్తకాలు, 3.షూస్ రెండు,4.జత సాక్షులు,5.విక్టోరియల్ నిఘంటువులు, 6.ఆక్స్ఫర్డ్ నిఘంటువులు, 7.బాగ్స్,8.రెండు జతలు యూనిఫామ్స్, జిల్లా మొత్తం మీద 1,23, 971 విద్యార్ధులు లబ్ధి పొందారు.నాతవరం మండలంలోని 4696 మంది విద్యార్థులు జగనన్న విద్యా కానుక కిట్లను అందుకున్నారు.

## పోలీస్ స్పందన కార్యక్రమానికి

# విశేష స్పందన



విశాఖపట్నం క్రైమ్ (విజయభాను న్యూస్) : నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ సి.యం.త్రివిక్రమ వర్మ (ఐ.పి.ఎస్) ఆదేశాల మేరకు డి.సి.పి (క్రైమ్స్) జీ. నాగన్న, ఏ.డీ.సీ.పీ (అడ్మిన్) ఎం.ఆర్.కే రాజు మరియు ఏ.డీ.సీ.పీ (ఎస్.బి) ఈ. నాగేంద్రుడు ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమం నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించినారు.ఈ స్పందన కార్యక్రమంలో నగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు మరియు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పందన కార్యక్రమం లో పాల్గొన్నారు.

ఈ స్పందన కార్యక్రమానికి 48 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను రిపోర్టులు ద్వారా డి.సి.పి కి అందజేసినారు. డి.సి.పి ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాది దారులతో మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇవ్వడమైనది. స్పందన కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.






ఆంధ్ర యూనివర్సిటీ వై వీ ఎస్ మూర్తి ఆడిటోరియంలో టీం అనుసంధన్ యువ వారి వెబ్ సైట్,బ్రోచర్,టీసర్ లాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో విశాఖపట్నం,అనకాపల్లి, విజయనగరం జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ మరియు టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు,విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ,ఆంధ్ర యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రసాద్ రెడ్డి, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు తదితరులు పాల్గొన్నారు.

### చత్తీస్ఘఢ్ లో ఎన్కౌంటర్.. అటవీ ప్రాంతంలో కాల్పుల హెూరు..



ఛత్తీస్ఘఢ్: కాంకేర్ జిల్లాలో సోమవారం ఉదయం నక్సల్స్కు భద్రతా దళాల మధ్య ఎన్కౌంటర్ జరిగింది. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు వెలుగుచూడాల్సి ఉందని పోలీసులు తెలిపారు.. రాయ్పూర్ : చత్తీస్ఘఢ్లోని కాంకేర్ జిల్లాలో సోమవారం ఉదయం నక్సల్స్కు భద్రతా దళాల మధ్య ఎన్కౌంటర్ జరిగింది. ఎన్కౌంటర్లో ఓ మహిళా నక్సల్ మరణించింది. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు వెలుగుచూడాల్సి ఉందని పోలీసులు తెలిపారు. ఈనెల 7న బిజాపూర్ జిల్లాలోని అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు, నక్సల్స్ మధ్య ఎన్కౌంటర్ జరిగిన అనంతరం మరోసారి నక్సల్స్, పోలీసులు తలపడ్డారు. 7న జరిగిన ఘటనలో కోబ్రా, స్పెషల్ టాస్క్ఫోర్స్ జాయింట్ ఆపరేషన్లో భాగంగా నక్సల్స్ను భద్రతా దళాలు చుట్టుముట్టాయి. ఎన్కౌంటర్ జరిగిన సమయంలో చత్తీస్ఘఢ్లోని బీజాపూర్, సుక్మా జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లో భారీ పేలుళ్లు, కాల్పుల శబ్దాలు వినిపించాయి. ఇక జూన్ 5న సుక్మా జిల్లాలో కరుడుగట్టిన నక్సల్ను భద్రతా దళాలు అదుపులోకి తీసుకున్నాయి. సుర్పంగుడ గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతం నుంచి సునీల్ అలియాస్ సోది దేవను భద్రతా దళాలు అరెస్ట్ చేశాయని సుక్మ ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత

### నాలుగవ విడత జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ.

### జిల్లాలో మొత్తం 87,413 మంది విద్యార్థులకు లబ్ది.

### - జిల్లా కలెక్టర్ డా. ఏ. మల్లికార్జున



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ డా. ఏ. మల్లికార్జున తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రతి ఒక్క విద్యార్థి విద్య పై దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు చేరాలని సూచించారు. సోమవారం ఉదయం నాలుగవ విడత జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ జిల్లాస్థాయి కార్యక్రమం భీమిలి మండలం, చిట్టివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగింది. తొలుత రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి పల్నాడు జిల్లా , క్రోసూరు లో ప్రారంభించగా జిల్లా స్థాయి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్య, వైద్యం పై ప్రత్యేక దృష్టిసారించారని అన్నారు . పేద ప్రజలు సైతం తమ పిల్లల్ని కార్పొరేట్ స్థాయిలో చదివేలా ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతున్నదని అన్నారు. పాఠశాలలు తెరచేసరికి విద్యార్థులకు అవసరమైన మొత్తం సామాగ్రిని విద్యాకానుక ద్వారా ప్రభుత్వమే అందిస్తోందని, విద్యార్ధులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడం జరుగుతోందన్నారు. ఈ విద్యాకానుక ద్వారా మూడు జతల ఏక రూప దుస్తులు, ఒక నాణ్యమైన స్కూలు బ్యాగు, ఒక జత బూట్లు , రెండు జతల సాక్సులు, ఒక బెల్టు, బైలింగ్వల్ పాఠ్య పుస్తకాలు (ఇంగ్లీష్/తెలుగు), వర్కు బుక్స్, నోట్ బుక్స్, డిక్షనరీ మొదలగు తొమ్మిది రకాల

వస్తువులను విద్యార్థులకు అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 87,413 మంది విద్యార్థులకు ఈ కిట్లను అందించటం జరుగుతుందన్నారు. ఈ కిట్లను ప్రధానోపా ధ్యాయులు ద్వారా పిల్లలకు త్వరతిగతిన పంపిణి పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రి గారు పిల్లల చదువుకు ప్రథమ ప్రాధాన్యం కల్పిస్తున్నారని, దీని ద్వారా పిల్లలతో పాటు తల్లితండ్రులు కూడా వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించేందుకు మొగ్గు చూపుతున్నా రన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా ప్రత్యేక దృష్టి పెట్టి గోరుముద్ద పథకం కింద మంచి పోషకాలతో కూడిన నాణ్యమైన భోజనం అందించటం జరుగుతోందన్నారు. ఈ రోజు నుంచి కొత్త విద్య సంవత్సరం ప్రారంభం అయిందని , ఇంకో వారం రోజుల పాటు హీట్ వేవ్ కారణంగా వేడి గాలులు ఎక్కువగా ఉంటాయి కనుక పిల్లలను బయట తిరగకుండా జాగ్రత్తలు వహించాలని ఉపాధ్యాయులకు , తల్లితండ్రులకు సూచించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను అతిథులతో కలిసి పంపిణీ చేసారు. జగనన్న ఆణిముత్యాలు లో భాగంగా ఎంపికైన ముగ్గురు విద్యార్థులకు సర్టిఫికెట్ , మెమెంటో , నగదు బహుమతి కలెక్టర్ అందజేశారు.

అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్తరగతి గదిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కు కమిషన్ మెంబర్ జి.సీతారాం, డిఈఓ చంద్రకళ, సర్వశిక్ష అభియాన్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోర్డినేటర్ శ్రీనివాస్ , విద్యా శాఖ అధికారులు, మండల స్థాయి అధికారులు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com